SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	విజయవాడ ద్వారా రూ. పై.	మద్రాసు ద్వారా రూ. పై.
1 సంవత్సరము	51 00	44-00
6 నెలలు	25-50	22-00
3 నెలలు	12-75	11-00
1 నెల	4-25	3-75

మేనేజరు, ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 295

విజయవాడ సోమవారం 29 1 1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

మనోహరమైన సువాసనలను వెదజల్లు
వైకో ప్రొడక్ట్స్ వారి
12 రకముల సెంట్లు
ఆనందమును, ఉల్లాసమును కలిగించును
Mattupalli Sambamurthy
Arundelpet, Guntur-2



బీహారులో శోషిత్ దళ్ మంత్రి వర్గానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు

అధిష్ఠానవర్గ నిర్ణయం

ముఖ్యమంత్రి శ్రీమండల్ స్థానే ఆయనప్రతినిధికిమా సమర్థన

సతీష్ ప్రసాద్ సింగ్ బీహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణం

న్యూఢిల్లీ, జనవరి 28:

బీహార్‌లో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు శోషిత్ దళ్ చేస్తున్న ప్రయత్నాలకు కాంగ్రెస్‌పార్టీ మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ కార్యవర్గం నేడు నిశ్చయించింది.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదిక్‌అలీ నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ దళ్‌నాయకుడు శ్రీ బి. ఎస్. మండల్ ముఖ్యమంత్రిగా నియమితులు కావడానికి రాజ్యాంతర్యా ఏవైనా యిబ్బందులు వున్నట్లయితే ముఖ్యమంత్రి పదవికి ఆయన నామినీ లభ్యర్థిని బలపరచడానికి కాంగ్రెస్ సిద్ధంగా వున్నదని తెలిపారు.

భాషా వివాదం

భాషా సమస్యను గురించి కూడా కార్యవర్గం నేడు సంపూర్తిగా చర్చలు జరిపింది. అఖిల భారత సర్వీసులలో ప్రవేశానికి, హిందీ, హిందీయేతర రాష్ట్రాల ప్రజల మధ్య భారాన్ని సమానం చేయడం ఎలాగ అన్న విషయం పరిశీలించింది, కార్యవర్గం భాషా సమస్యపై చర్యను మళ్ళీ రేపు కొనసాగిస్తుంది.

కొత్తగా ఏర్పాటైన కార్యవర్గంనేడు జరిపిన ప్రథమ సమావేశంలో హర్యానాలో పార్టీ ఎన్నికలు జరపడం, పార్టీ పునర్వ్యవస్థీకరణ పరిశీలనకు ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడం, కొత్త పార్లమెంటరీ బోర్డు ఏర్పాటు చేయడం, కేంద్ర క్రమశిక్షణల సంఘాన్ని ఏర్పాటు చేయడం నహా వివిధ సమస్యలను గురించి చర్చించింది.

వ్యవసాయ ఉపసంఘం

వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన సమస్యలపై కూడా కార్యవర్గం చర్చించి, ఈ విషయంపై ఒక నివేదిక సమర్పించడానికి శ్రీయుతులు జగజ్జీవనరామ్, ఎన్.పి.నాయక్, ఎస్. కె. పాటిల్, రామ్‌సుభాగ్‌సింగ్, కాను బ్రహ్మానందరెడ్డి గార్లతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.

హర్యానాలో మే నెలలో జరిగే మధ్యంతర ఎన్నికల పట్ల కాంగ్రెస్ వాదులు పూర్తిగా తమ దృష్టిని కేంద్రీకరించడానికి వీలుగా హర్యానా కాంగ్రెస్ కార్యవర్గ ఎన్నికలను నిరవధికంగా వాయిదా వేయాలని కార్యవర్గం నిశ్చయించింది. నిధులు సేకరించి, ఎన్నికల ప్రచార నిర్వహణకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ అధ్యక్షునికి పూర్తి అధికారం ఇచ్చారు.

కాంగ్రెస్ భవిష్యత్ వ్యూహాన్ని రూపొందించే దృష్టితో వివిధ రాష్ట్రాలలో రాజకీయ పరిస్థితిని గురించి చర్చించేందుకు ఫిబ్రవరి 25, 26 తేదీలలో మహా సమావేశం కావాలని కార్యవర్గం నిశ్చయించింది. రాష్ట్రాల

(మిగతా 5 వ పేజీలో)

బీహార్ మంత్రిగా ప్రమాణం

పాట్నా, జనవరి 28: ఎస్. ఎస్. పి. నుంచి విడిపోయి శోషిత్‌దళ్‌లో చేరిన శాసనసభ్యుడు శ్రీ సతీష్‌ప్రసాద్‌సింగ్ బీహార్‌కు తాత్కాలిక ముఖ్యమంత్రిగా వుంటారు.

కాంగ్రెస్— శోషిత్‌దళ్ కూటమి నాయకుడు శ్రీ మహేష్‌ప్రసాద్‌సిన్హా శ్రీ సింగ్ పేరును రాష్ట్ర గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగోకు అందజేశారు.

కొత్త ముఖ్యమంత్రి నేటి సాయంత్రం 7.30 గంటలకు ప్రమాణస్వీకారం చేస్తున్నారు.

శోషిత్‌దళ్ నాయకుడు శ్రీ మండల్ రాష్ట్ర శాసనసభకు ఎన్నికయి వరకు శ్రీ సింగ్ ముఖ్యమంత్రిగా వుంటారు.

శ్రీ సింగ్ వయస్సు 33 సంవత్సరాలు. మాంఘీర్ జిల్లాలోని ప్రబుత్త నియోజక వర్గంనుంచి ఎన్నికైన శ్రీ సింగ్ తమ పార్టీ నుంచి విడిపోయి గత ఆగస్టులో శ్రీ మండల్ నాయకత్వాన శోషిత్‌దళ్ రూపొందించిన వారిలో ఒకరు. (యు. ఎస్. ఐ.)

రాజభవన్‌లో నేటి సాయంత్రం శ్రీ సింగ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. బీహార్ గవర్నర్ శ్రీ నిత్యానందకనుంగో ప్రమాణస్వీకారం చేయించారు.

నిరాడంబరంగా జరిగిన ఈ ప్రమాణస్వీకారోత్సవానికి బీహార్ శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ మహేష్‌ప్రసాద్‌సిన్హా, శోషిత్‌దళ్ నాయకుడు శ్రీ బిందేశ్వరీప్రసాద్ మండల్, శాసనసభాపతి శ్రీ ధనిక్‌లాల్ మండల్ ప్రభృతులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైనారు.

మనలోమనమాట

నిర్మాణాత్మక విమర్శను కలుపుకోవాలి!

బీహార్ పరిణామంలో కాంగ్రెస్ చేదు

కె. బి. సాహీ ప్రకటన

హజారిబాగ్, జనవరి 28—బీహార్‌లో శోషిత్‌దళ్ ఏర్పాటు చేసే మిశ్రమ మంత్రి వర్గంలో కాంగ్రెస్ చేరదని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సాహీనిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

బీహార్ రాష్ట్రపతి పాలను కాపాడేందుకు ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కూలద్రోయడమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమన్నారు. కాంగ్రెస్ శోషిత్ దళ్ నాయకుడు శ్రీ బి. పి. మండల్ కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయగలరనే తాము ఆశిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో పంటలు పోయినవన్ని ప్రాంతాలలో ఋణం సేకరణను నిలిపివేయ నభివేదగిగా కొత్త ప్రభుత్వాన్ని తాము కోరగలమన్నారు.

రాంచీలో కాంగ్రెస్ ఆఫీసుకు నిప్పు

రాంచి, జనవరి 28: కాంగ్రెస్ వ్యతిరేక జన సమూహం యిక్కడి కాంగ్రెస్ కార్యాలయానికి నిప్పుపెట్టారు. కొన్ని కాగితాలు దస్తులు కాలిపోయాయి. కాంగ్రెస్ పతాకం కూడా కొంత మేరకు కాలిపోయింది. భవనానికి నష్టం కలుగకుండా మంటలు ఆర్పివేశారు. సైన్యాలు గస్తీవున్నది.

భారత్-సోవియట్ రష్యాల సుస్థిరమైన మైత్రి

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగం:

గుంటూరులో 'ఇస్కస్' మహాసభలు ప్రారంభం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) బాలిగనగర్, జనవరి 28:

భారత్, రష్యాల మైత్రి సుస్థిరమైన ఆర్థిక సహకారం, రాజకీయ అవగాహనల ప్రాతిపదికగా ఏర్పడినదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ భారత్—సోవియెట్ సాంస్కృతిక సంఘం 8 వ జాతీయ మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ పేర్కొన్నారు.

అయితే ఈ మైత్రి, సహకారాల ప్రాతిపదికను తగినంతగా అవగాహన చేసుకోవడం గాని, సవివరంగా చూడడంగాని జరగడం లేదని ఆయన అన్నారు.

ఆంధ్రముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసాన్ని జిల్లాకలెక్టరు శ్రీ వెంకటరత్నం చదివారు.

భారత, సోవియెట్ సాంస్కృతిక సంఘం (ఇస్కస్) 8వ జాతీయమహాసభ ఇక్కడ నూతనంగా నిర్మితంఅయిన స్టేడియంవద్ద, (డాక్టర్ బాలిగానగర్ నామకరణం జరిగింది.) ప్రారంభం అయింది.

ఈ మహాసభకు 2 వేల మందికి పైగా (500 ప్రతినిధులు, 1500 పరిశీలకులు దేశంలోని అన్ని ప్రాంతాలనుంచీ, హాజరు అయినారు. దేశంలో వివిధ రాష్ట్రాలలోని 450 పైగా ఇస్కస్ ప్రాథమిక శాఖలకు వీరు ప్రాతినిధ్యం వహిస్తారు.

సమావేశ స్థలంవద్ద నిర్మించిన నాల్గు ద్వారాలకు శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, శ్రీమతి రాజేశ్వరీ నెహ్రూ, డాక్టర్ జైసూర్య, డాక్టర్ రాజమంత్రారెడ్డి పేర్లు పెట్టబడినవి. వీరు నల్గురూ, భారత సోవియెట్ ప్రజలను సన్నిహితం చేయడానికి తమ జీవితంలో ఘనమైన కృషిని సల్పినవారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగం

శ్రీ బ్రహ్మానందరెడ్డి తన ప్రారంభోపన్యాసంలో ఇలా చెప్పారు:

"ప్రపంచంలోని రెండు అగ్ర రాజ్యాలలో సోవియెట్ యూనియన్ ఒకటైనందువల్ల, మనకు అదిపొరుగునేవున్నందువల్ల,మన రెండు దేశాల మైత్రికి బహుళోకమైన అంశాలే ముఖ్యంగా కారణమని భావించడం జరుగుతోంది. సోవియెట్ యూనియన్ సోషలిస్టు రాజ్యం అయివుండడంవల్ల ఇతర బహుళోక, రాజకీయ పరిస్థితులపై దాని ప్రభావం ఏమిటి ? ఆ ప్రభావం ఎంత వరకు వున్నది ? మొదలే పటిష్టంగా వున్న మైత్రిని అది మరింతగా ఎలా బలపరుస్తున్నదీ, ఇత్యాది విషయాలపై తరచూ పరిశీలన జరగడంలేదు.

బ్రిటిష్ సామ్రాజ్యం అంతరించడంతో ఈ ప్రాంతం ఆధిపత్యం విషయంలో వెలితి ఏర్పడిన తరుణంలో సోవియెట్ యూనియన్ వంటి ఒక పొరుగు రాజ్యం అగ్రదేశంగా అవతరించడంవల్ల కలిగే పరిణామాలు, కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించిన రాజ్యాలకు అనూహ్యంగాను, వినాశకరంగాను వుండవలసింది. అయితే సోవియెట్ యూనియన్ అంతరంగికంగా సోషలిస్టు సిద్ధాంతాలు తారుమారు కావడాన్ని ఎంతగా ఎదుర్కోవలవచ్చినప్పటికీ, విదేశాల విషయంలో మాత్రం వలసతత్వ వ్యతిరేకత జాతి సమానత్వం సూత్రాలను మాత్రం ఎన్నడూ విడనాడలేదు.

"సోవియెట్ యూనియన్ ఇతరులకు తాను చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోగలదన్న ఖ్యాతిని ఆర్జించుకొన్నది. విన్‌స్టన్ చర్చిల్ స్వయంగా ఈ విషయాన్ని అంగీకరించారు. "సోవియెట్ ప్రభుత్వంలా తన నిధులను నిర్వహించే రాజ్యం ఏదీ కనిపించలేదు" అని చర్చిల్ అన్నారు.

"ఈ విధమైన లక్షణాలు గల అగ్ర రాజ్యం ప్రపంచ రంగంపై అవతరించడంతో విబంధ విధానం ఆవేది సాధ్యమయింది. కొత్తగా స్వాతంత్ర్యం వచ్చి 20 ఏళ్ళయినా సామాన్య మానవుని సంతృప్తిపరచలేకపోయారనీ, నాయకులే లేనిదోని సమస్యలను తెచ్చిపెట్టి, ప్రజలను తప్పుత్రోవ పట్టిస్తున్నారనీ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నేడిక్కడ అన్నారు.

ఇక్కడ భారత—సోవియట్ సాంస్కృతిక మహాసభలో శ్రీ అన్నాదురై మాట్లాడుతూ యిలా అన్నారు:—

"రష్యా అభివృద్ధి సాధనకు ప్రాతినిధ్యం వహిస్తోంది. భారతదేశం ఆశయాలకు ప్రాతినిధ్యం వహిస్తోంది. రష్యా భారత్‌కు సూర్యోదయకం కాగలదు."

రష్యా మనలను సరియైన ఎంధాలో నడిపించ గలదనీ, బీదరికంనుంచి సౌభాగ్యానికి దారి తీయించ గలదనీ, శత్రుభావం నుంచి మైత్రికి దారి చూపించగలదనీఅన్నారు.

మన రెండు దేశాల మైత్రి పరస్పర అవగాహన, పరస్పర గౌరవం ప్రాతిపదికగా ఉన్నదన్నారు. భారతదేశం పైవిధ్యాలకు నిలయమన్నారు. ఈ పైవిధ్యం పోవాలన్నారు.

దేశంలో బ్లాక్ మార్కెటీర్లు సంపదలో దులతూగుతూంటే సామాన్యులు యింకా

(మిగతా 3 వ పేజీలో)

తెనాలిలో రాష్ట్రస్వతంత్రపార్టీ మహాసభ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి).

హైదరాబాదు, జనవరి 28:— ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ సమ్మేళనం ఫిబ్రవరి 10వ తేదీన తెనాలిలో జరుగుతుంది. దీనికి అఖిల భారత స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా అధ్యక్షత వహిస్తారు.

ఈ సదస్సుకు ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ ప్రారంభోత్సవం జరుపుతారు.

భూమిశిస్తు హెచ్చింపుచట్టం(1967) లోని మంచి చెడులను గురించే కాక, రైతుల న్యాయమైన హక్కులను సాధించుకునేందుకు ఉచ్చితమైన కార్యక్రమాన్ని రూపొందించే విషయమై కూడా ఈ మహాసభలో చర్చిస్తారు.

స్వతంత్ర పార్టీ శాసన సభ్యులు, పార్టీ సభ్యులు, సామభూతి పరులు మహాసభకు హాజరు కావలసిందిగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ జి. లచ్చన్న ఒక ప్రకటనలోవిజ్ఞప్తి చేశారు.

నాయకులే ప్రజలను తప్పుత్రోవను పట్టిస్తున్నారు

గుంటూరు ఇస్కస్ సభలో అన్నాదురై విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) గుంటూరు, జనవరి 28:

(8వ కాలం తరువాయి)

లలో సహోదాపు సభ్యులందరూ భాషా సమస్యపై తమ అభిప్రాయాలు తెలియ జేశారు.

హిందీయేతర రాష్ట్రాల వారిపై గల భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వ పరంగా ఏదైనా చర్య తీసుకోబడుతుందా అన్నివర్గాలకు అధికార ప్రతినిధి ఒకరు సమాధానమిస్తూ, హిందీయేతర ప్రాంతాల వారు అభిప్రాయపడుతున్న విక్కట్టాలను, ఇబ్బందులను కనుగొనడానికే నేటి చర్చలు సహాయ పడినవని ఈ సమస్యను జాతీయ దృష్టిలో సభ్యులు చూశారని, దీనిపై తీవ్ర నిర్ణయాలు వెల్లడి కాలేదని చెప్పారు.

హిందీ, హిందీ యేతర ప్రాంతాలప్రజల మధ్య గల అసమాన రూపంలో ఉన్న భారాన్ని ఏ విధంగా తొలగించాలన్న సమస్యపై ప్రధానంగా చర్చించారని ఆయన తెలిపారు.

హిందీయేతర ప్రజలపై అదనపు భారం

తొలగించే సమస్యపై కాంగ్రెస్‌పార్టీ కేంద్ర కార్యవర్గం చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 28:

అధికార భాషల సవరణ చట్టం, తీర్మానాలద్వారా తమపై రుద్దబడిన 'అసమానమైన భారాన్ని' తొలగించాలని కొన్ని హిందీయేతర రాష్ట్రాలు గట్టిగాకోరుతున్నదృష్ట్యా కాంగ్రెస్ కార్యవర్గం నేడిక్కడ సమావేశమై భాషా సమస్యపై అసంపూర్తి చర్చ జరిపింది.

కార్యవర్గం ఈ చర్చను రేపు ఉదయం తిరిగి కొనసాగిస్తుంది.

నేటి సమావేశం చివరలో లేవనెత్తబడిన భాషా సమస్యపై సుమారు 45 నిముషాలు చర్చ జరిగింది. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి

(మిగతా 5 వ కాలంలో)

చిత్తూరులో అల్లర్లు పోలీసు కాల్పులు

ఇరువురి మృతి: పలువురికి గాయాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28—హిందీ వ్యతిరేకోద్యమం పేరులో అల్లరి చర్యలకు దిగిన ఒక బ్రహ్మాండమయిన జన సమూహంపైన నిన్న సాయంత్రం చిత్తూరులో పోలీసులు కాల్పులు' జరుపగా ఇరువురు వ్యక్తులు మరణించారు. మరొక ముగ్గురికి గాయాలు తగిలాయి. ఈ గుంపు అంతకు ముందు విసిరిన రాళ్ళవర్షం ఫలితంగా ఒక తాలూకా మేజిస్ట్రేటు, మరొక డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్‌తో సహా సుమారు నలభై మంది గాయపడినట్లు ఇక్కడికి చేరిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. పోలీసుల కాల్పులలో గాయపడిన ముగ్గురికి ప్రమాదమేమీ లేదని తెలుస్తోంది. వారు చిత్తూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

దవుర్జన్యకాండకు పూనుకున్న జన సమూహం నాలుగు పోలీసు వ్యాన్‌లను ఒక ఆర్. టి. సి. బస్సును మరి కొన్ని అగ్నిమాపక దళ

(మిగతా 5 వ పేజీలో)



పెద్ద స్టోర్సు అన్నింటిలోను అమ్మబడును.
ఏజంట్లు: చల్లారామ్స్ (కిషన్‌చంద్ చల్లారామ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.)
3/4, గౌడౌన్ వీధి, పోస్టు బాక్సు నెం. 165, మద్రాసు-1.

లీ బు కు

లాడ్జింగ్ సెక్షన్ 5 సంవత్సరములకురీబుకు ఇవ్వబడును. వివరములకు : శ్రీ బృందావన్ విలాస్, కాంగ్రెస్ లఫ్ లోడ్, విజయవాడ—2
ప్రా. జి. కృష్ణమూర్తి.

ట్రా న్ సి స్టా ర్

రు. 125/—విలువగల "టాక్సీ టెలికింగ్" ట్రాన్సిస్టర్లు చిరిచిగా విక్రయించి నెలకు రు. 700, అంతకు పైన సంపాదించండి. శాంపిల్ ట్రాన్సిస్టర్‌కు, ఉచితసరఫరాలకు వ్రాయండి. వెంటనే పంపెదము.
The Ma ager (AP—68), P. Box 1307, Delhi-6.

పు స్త క ము లు

5 పుస్తకముల సెట్టు రు. 5—50. (1) కొక్కోకశాస్త్రం (2) సుపాగాడ్ (3) ముందస్త పద్ధతులు (4) 84 ఆసనములు (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/—. పోస్టేజి, ప్యాకింగ్ ఉచితం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS, [WAT-7] Beat No. 13, Aligarh.

ఉద్యోగులు కావలెను

S.S.L.C., మెట్రిక్‌లోపు, పైనతపిన 18-35 వయస్సువారు ఏజంట్లుగా రు.120 జీ. 140 పై 10 రాయలసీమ పట్నాలలో కావాలి. దరఖాస్తుతో అడ్రస్ వ్రాసిన 15 పైసల కవర్ చేర్చి పోస్ట్‌లో స్వయంగా యివ్వబడును) 12-2-68న, లోగా వాణిజ్యప్రభ, గుంటూరుకు పంపి వివరాలు పొందవలెను.

నెలకు రూ. 25 గ్యారంటీ. తపాలా ఎకౌంటుల పై పెట్టండి. ఆల్ పర్పస్ ట్రాన్సిస్టర్ పొందండి. ప్రపంచ ప్రఖ్యాతిగల, ఆకర్షణీయం, శక్తివంతం, మన్నికగల అత్యధునాతన "వరల్డ్ వైడ్" పోర్టబుల్ రేడియోలు. డీలర్లు కావలెను.
ALL WORLD AGENCY Kalyanpura Delhi-6.

ప్ర క ట న

కమ్ Y. V. పథకంలో D.No.14/70 గల ఇంటినికొనుటకు కొందరు ప్రయత్నము చేయుచున్నట్లు తెలిసినది. యీ యింటిపేరు, లను గురించి మా వారసులలో తగాదాలున్నవి. యిట్లాగను పరులు ఇంటిని కొన్న యెడల మా వారసులలో ఈ ఇంటినిగురించి జరుగు వ్యాజ్యములకు గురికాగలరు. తెలుపవెనుక పడి.
సయ్యద్ హుసాబుద్ బాషా, మేనేజరు, అరుణా ఆటో & ట్రాక్టర్స్ కార్పొరేషన్, కనిగిరి.

శ్రీ నటరాజ సంగీత నాటక కళాపరిషత్తు

ప్రథమ వార్షికోత్సవము ఏప్రిల్ నెలలో ప్రొద్దుటూరులో జరుపబడును. పాల్గొనదలచిన బాల్సాహిక నాటక సమాజములనుండి దరఖాస్తులు కోరుచున్నాము.
ప్రథమ బహుమతి రు. 1116 రోలింగుషీల్డు
ద్వితీయ బహుమతి రు. 500/—
తృతీయ బహుమతి రెండు షీల్డు
దరఖాస్తు ఫారములకు, ఇతర వివరములకు క్రింది చిరునామాకు వ్రాయగలరు.
డాక్టర్ ఏ. రామమూర్తి, చీఫ్ సెక్రటరీ
నటరాజ సంగీతనాటక కళాపరిషత్తు, 4/1 సోమసుపేట, ప్రొద్దుటూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పారెస్టు డిపార్టుమెంటు
ప్రొద్దుటూరు డివిజన్
వేలము నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ప్రొద్దుటూరు ఫారెస్టు డివిజనులోని 1968—69 సంవత్సరపు వంటచెరకు కూపులు, తాటిమానులు, తంగేడు, రేలచెక్క, బీజయానిట్లు 12 2 1968న తేదీ ఉదయం 11 గంటలకు ప్రొద్దుటూరు జిల్లా ఫారెస్టు ఆఫీసులో, డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు లేక వారిచే నియమింపబడినవారు బహిరంగముగా వేలము నేయుదురని తెలియజేయడమైనది. ఇంత వివరములకు డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరుగాని లేక బడ్వేల్, పోరుమామిళ్ళ, పనపెంట, ముద్దనూరు, ప్రొద్దుటూరు రేంజు ఫర్సుతోగాని సంప్రతింపవలసినదిగా కోరడమైనది.
టి. రామచంద్రయ్య, జిల్లా అటవీ శాఖాధికారి, ప్రొద్దుటూరు.

కమ్ Y. V. పథకంలో D.No.14/70 గల ఇంటినికొనుటకు కొందరు ప్రయత్నము చేయుచున్నట్లు తెలిసినది. యీ యింటిపేరు, లను గురించి మా వారసులలో తగాదాలున్నవి. యిట్లాగను పరులు ఇంటిని కొన్న యెడల మా వారసులలో ఈ ఇంటినిగురించి జరుగు వ్యాజ్యములకు గురికాగలరు. తెలుపవెనుక పడి.
సయ్యద్ హుసాబుద్ బాషా, మేనేజరు, అరుణా ఆటో & ట్రాక్టర్స్ కార్పొరేషన్, కనిగిరి.

వ్యా పా ర ము

ఒక ఫేవర్ లూబా ట్రైన్‌సీసు లేక గేవాబాక్స్ కేమరా మా సేల్సు స్కీము ద్వారా రు5/—లకే పొందండి. వివరములకు: Raja Mutual Enterprises, Kailasaouram, Tiruchirapalli-14-(. I.)

WANTED

అగ్రికల్చర్ డిపార్టుమెంటులో అగ్రికల్చర్ ఫీల్డ్ మ్యాన్ II (గ్రేడు గవర్నమెంటు జీతం రు.130/— నుండి 180/— వరకు జీతం సంపాదించుటకు కృషిచేయుటకు A.P. గవర్నమెంట్, 1968 మే నెలలో జరుగు పరీక్షకు) V ఫారం ప్లస్ S.S.L.C., H.S.C., మెట్రిక్యులేషన్ పాస్ లేక ఫెయిలైయిన మరియు 23 సంవత్సరాలు మించని అభ్యర్థులనుండి (కొత్త బ్యాచునకు దరఖాస్తులు కోరుచున్నవి. ఉద్యోగం గ్యారంటీ. పోస్టులు సమతులు కలవు. ప్రాస్పెక్టస్ మరియు అప్లికేషన్ ఫారములకు రు. 1.50 M.O. పంపగలరు. యిదివరలో అప్లికేషన్లు పంపియున్నవారు, లెప్పించుకోబోవువారు వెంటనే తిరుగావచ్చి చేరవచ్చును. కొద్ది సీట్లు మాత్రమేయున్నవి.
K. Nagabhushanam, B. E. Principal. S. C. Engineering College, Bellary. Phone No. 507. Registered by the Government.

చే బో లు గ్రామ పంచాయితీ - టెండరు నోటీసు

తాడేపల్లి గూడెం తాలూకా చేబోలు గ్రామ పంచాయితీ తాలూకు పనులకు సీలు వేసిన టెండర్లు 3—2—68 సం:రం: తేదీ సా:3 గంటలు వరకు సర్పంచ్ గారిచే తీసుకొనబడును. అదే రోజున సాయంత్రం 4గం: టెండర్లు తెరువబడును. టెండరు షరతులకు తోడి పనులకు ఎదురుగా కనపర్చబడిన డిపాజిట్లు చెల్లించి రశీదు టెండరుకు జతపర్చవలయును. మిగిలిన విషయములు ఆఫీసు పనిచేయుకాలమలో తెలుసుకొనవచ్చును. టెండర్లు ఆమోదించుటకు సర్పంచ్‌గార్కి అధికారము కలదు.

నెం	వివరములు	ఎస్టిమేటు	ధరావత్తు
1.	వద్దులపుంతలో మట్టిరోడ్డు వేయుట	రూ2000/—	రూ100/—
2.	మరుగుడాము పుంతలో రోడ్డువేయుట	రూ1200/—	రూ 60/—

చేబోలు, 20—1—68 } (సం.) కడియాల రాజగోపాలరావు, సర్పంచ్.

జాతీయ భాషగా హిందీ

గోపాలపురం సభలో విద్యామంత్రి వివరణ

అంబాజీపేట, జనవరి 25 : కొత్తపేట తాలూకా, గోపాలపురం గ్రామంలో విద్యాశాఖామంత్రి శ్రీ తానేటి వీరరాఘవులకి ఘన సన్మానం జరిగింది.

మంత్రి శ్రీ రాఘవులు, గోపాలపురం రాగానే శాసనసభ్యుడు శ్రీ మంతెన వెంకట సూర్యనుబ్బరాజు, జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు, సమితి అధ్యక్షులు శ్రీ చింతం వెంకట్రామయ్య, జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరీదేవి, సర్పంచి శ్రీ ఆకుల ఆదినారాయణమూర్తి, శ్రీ చిర్ల సోమసుందర రెడ్డి ప్రభృతులు స్వాగతమిచ్చి పుష్పమాలలు వేశారు.

ఇప్పటగల శ్రీ నీలం సంజీవరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో రమారమి రూ. 60 వేల ఖర్చుతో నిర్మించిన అంతస్తు భవనానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు పరిషత్ చైర్మన్ శ్రీ సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. శ్రీ చిర్ల సోమసుందరరెడ్డి స్వాగతం చెప్పారు. సర్పంచ్ శ్రీ ఆకుల ఆదినారాయణమూర్తి, మంత్రికి సన్మాన పత్రాన్ని పరిషత్ చైర్మన్‌కు స్వాగతాంజలిని సమర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆకెళ్ళ సూర్యనారాయణమూర్తి, ఉపాధ్యాయ సంఘం తరపున, మంత్రికి వినతిపత్రం సమర్పిస్తూ, "కొఠారి కమిషన్" సూచనలు అమలుపరచాలని, తరగతులలో విద్యార్థుల సంఖ్యను పరిమితం చేయాలని, వేతనాలను సవరించాలని కోరారు.

గ్రామస్థులైన శ్రీ కర్రి సత్యనారాయణ రెడ్డి, మంత్రికి, శ్రీ వడాల సూరారెడ్డి పరిషత్ చైర్మన్‌కు, శ్రీ మల్లిడి రామిరెడ్డి శ్రీ సుబ్బరాజుకు, పంచాయతీ ఉపసర్పంచ్ శ్రీ కర్రి దనిరెడ్డి సమితి అధ్యక్షునకు, శ్రీ యాళ్ళ పెదవెంకన్న పంచాయతీ సర్పంచ్ శ్రీ ఆదినారాయణకు, ఇద్దరు వస్త్రాలను బహూకరించి సన్మానం చేశారు.

విద్యామంత్రి శ్రీ రాఘవులు తమ ప్రసంగంలో ఇలా అన్నారు: "ఈనాడు హిందీని రాజభాషగా చేశారు. ఉత్తరాదివారి మాతృభాష హిందీ కనుక అది జాతీయభాషగా చేసినట్లయితే అన్నిరంగాలలోను అంటే ఉద్యోగాల విషయంలో రాణించలేమేమోననే భయం కలుగుతుంది. ప్రజాస్వామ్యంలో దేశమంతా ఒకే జాతి అని, అనిపించుకోవాలి. అందుకే జాతీయభాష అవసరం. జాతీయభావం మనలో పెంచుకోవాలి. గొరంతలు కొండంతలు చేసుకుని, పత్రికాప్రచారాలు చెప్పుతూ, ప్రజలలో ఏబేధాలు చాలామంది రెచ్చగొడుతున్నారు. ఒకనాడు జాతీయభాష కావాలి అన్న అగ్రనాయకులే ఈనాడు వ్యతిరేకించడం చాలా హాస్యాస్పదంగా ఉంది. 1946 లో శ్రీమాన్ రాజగోపాలాచారి కలకత్తాలో జరిగిన ఒక స్నాతకోత్సవ సభలో మాట్లాడుతూ, "పరాయిభాష పర్యవసానం లాగ పడుతూ..." అన్నారు. అదే రాజగోపాలాచారి మద్రాసులో ఆంగ్లభాష విడిపెట్టబేడే ? అన్నారు. ఈనాడు ఆయన జాతీయభాషను వ్యతిరేకిస్తున్నారు. అలాగే చాలమంది అగ్రనాయకులు కక్షణక్షణానికి అభిప్రాయాలు మారుస్తున్నారు. ఆల్‌ఇండియా సర్వీసెస్‌లో మనవారు నెనుకపడి ఉంటారనే ఆందోళనకు సావకాశంలేదు. హిందీనిగూర్చి అమాయకమైన విద్యార్థులను తప్పుదారి తొక్కించవద్దు" అని విజ్ఞప్తి చేశారు.

శ్రీ చిర్ల సోమసుందరరెడ్డి వందన సమర్పణ చేశారు. (స్వ వి)

మండల్‌ను ఆహ్వానించటానికి బీహార్ గవర్నర్ తిరస్కృతి ?

ముఖ్యమంత్రి ఎన్నికపై కాంగ్రెస్ శోషిత్‌దళ్ నాయకులతో కనుంగో చర్చలు

పాట్నా, జనవరి 27

బీహార్‌లో మంత్రివర్గం ఏర్పాటుచేయటానికి శోషిత్ దళ్ నాయకుడు శ్రీ బి.పి. మండల్‌ను ఆహ్వానించటానికి రాష్ట్ర గవర్నర్ శ్రీ కనుంగో నిరాకరించినట్లు తెలుస్తున్నది.

బీహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కాంగ్రెసు నాయకుడు శ్రీమహేష్ ప్రసాద్ సిన్హాను గవర్నర్ కోరారు. శ్రీ సిన్హాకు ఈ ప్రతిపాదన అంగీకారం కాకపోతే శాసన సభ్యుడైన మరొకరి పేరును సూచించవలసిందిగా రాష్ట్ర గవర్నర్ శ్రీ సిన్హాను కోరారట.

మంత్రివర్గంలో తాము చేరకుండా శోషిత్ దల్‌ను బలపర్చటానికీ శ్రీ మండల్‌ను ముఖ్యమంత్రిగా బలపర్చటానికీ కాంగ్రెస్ కట్టుబడి వున్నది.

శాసన సభ్యుడు కానందున శ్రీ మండల్ ముఖ్యమంత్రిగా నియమింపబడరాదన్న అభ్యంతరం దృష్ట్యా మరొక ప్రత్యామ్నాయ ప్రతిపాదన వచ్చినది. శ్రీ మండల్‌కు బదులుగా తాత్కాలికంగా మరొకరిని కాంగ్రెస్—శోషిత్‌దల్ వర్గానికి నాయకుడుగా ఎన్నుకొనాలన్నదే ఈ ప్రతిపాదన. ఈ సందర్భంలో శోషిత్‌దల్ కన్వీనర్ శ్రీ జగదేవ్ ప్రసాద్ (ఎం. ఎల్. ఎ.) పేరు వినవస్తున్నది.

తాత్కాలికంగా శ్రీ ప్రసాద్‌కు ముఖ్యమంత్రి పదవి అప్పగించి ఆ తరువాత ఒక కాంగ్రెస్ సభ్యుని స్థానంలో శ్రీ మండల్‌ను ఎగువ సభకు నామినేట్ చేయాలనీ, ఆ తరువాత శ్రీ మండల్‌నే ముఖ్యమంత్రిని చేయాలనీ ఒక ప్రతిపాదన వచ్చినట్లు.

—:o:—

కాంగ్రెస్ కొత్త కార్యవర్గం

నేడే సమావేశం వివిధ సమస్యలపై చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 27—కొత్తగా ఏర్పాటు చేయబడిన కాంగ్రెస్ కార్యవర్గం రేపు జరుపనున్న తొలి సమావేశంలో భాషా సమస్య, పార్టీ పునరుజ్జీవనం, బీహార్, పశ్చిమ బెంగాల్ హర్యానా మరి కొన్ని రాష్ట్రాలలో రాజకీయ పరిస్థితి, మొదలైన అంశాలు చర్చకు రాగవని తెలుస్తున్నది.

రేపు కార్యవర్గంచే ఎన్నిక కాబడనున్న కొత్త పార్లమెంటరీ బోర్డు ఉత్తరాది రాష్ట్రాలలోని రాజకీయ పరిణామాలపై సమీక్షలు జరుగుతుందని భావిస్తున్నారు.

కొత్త పార్లమెంటరీబోర్డులో చెన్నారెడ్డి గారి పూర్వులు వుంటారనని భావించటం లేదు. శ్రీ అతుల్యఘోష్ బదులు శ్రీ కామరాజుకు బోర్డులో సభ్యత్వం లభించగలదట. ఇతర సభ్యులుగా శ్రీ నిజలింగప్ప (అధ్యక్షుడు) శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ సయ్యద్ అలీ అహ్మదు, శ్రీ జగ్జీవన్‌రామ్, శ్రీ చవాన్‌లు ఎన్నిక కాగలరట.

హైదరాబాద్ సమావేశాల అనంతరం ఇప్పటికి వచ్చినప్పటినుండీ భాషా సమస్యపై కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప సీనియర్ నాయకులతో ఇష్టాగోష్ఠి సమావేశాలు జరుపుతూనే వున్నారు. ఈ చర్చల ఫలితంగా హిందీ, హిందీయేతర ప్రాంతాల నాయకులతో ఒక సంఘాన్ని నిదుమించి అఖిలభారత సర్వీసులలో అసమానతను తొలగింప చేసే సమస్యను పరిశీలింపజేసేమాదనలు కనబడుతున్నాయి.

—:o:—

జనవరి 30 న బీహార్ బంద్

నిజలకు మహామాయా ప్రసాద్‌సిన్హా పిలుపు

పాట్నా, జనవరి 27: జనవరి 30వ తేదీన "బీహార్‌బంద్‌ను" జరిపి, రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు జరపటానికై కేంద్రంపై ఒత్తిడి తేవలసిందిగా బీహారు ప్రజలకు ముఖ్యమంత్రిగా పదవీ విరమణ చేస్తున్న శ్రీ మహామాయాప్రసాద్‌సిన్హా, ఆయన సహచరులు నేడు విజ్ఞప్తి చేశారు.

నేడిచ్చట జరిగిన ఒక బ్రహ్మాండమైన బహిరంగ సభలో లక్షలాది ప్రజల సమక్షంలో యునైటెడ్‌ఫ్రంట్ మంత్రి వర్గం పతనం గురించి శ్రీ సిన్హా ప్రభృతులు వివరించారు.

రాష్ట్రంలో శాంతియుత ప్రదర్శనలకు సంసిద్ధంగా వుండాలని కూడ వారు ప్రజలను కోరారు.

—:o:—

ఫ్యాబ్లో ఉదంతంపై మండలి దర్యాప్తు

ఇథియోపియా ప్రతినిధి సూచన

న్యూయార్క్, జనవరి 27: అమెరికాకు చెందిన ఫూ ట్యాబ్లోనౌకను ఉత్తరకొరియా నిర్బంధించటంపై భద్రతామండలి విచారణ జరపాలని నేడు లాంఛనప్రాయంగా కోరటం జరిగింది. మండలి సమావేశంలో పాల్గొనటానికి ఉత్తరకొరియాను ఆహ్వానించాలని కూడ నేడు కోరటం జరిగింది.

మండలి సమావేశంలో నేడు ఇథియోపియా ప్రతినిధి ప్రసంగిస్తూ పై రెండు ప్రతిపాదనలు చేశారు.

మంత్రి ఎన్నికపై కాంగ్రెస్ కొత్త కార్యవర్గం

న్యూఢిల్లీ, జనవరి 27: కంబోడియా సరిహద్దులో యిటీవలి పరిణామాలను గురించి, అంతర్జాతీయ కంట్రోల్ సంఘం పాత్రను గురించి భారతదేశ విధానాన్ని వివరిస్తూ అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌కు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి లేఖ వ్రాసినట్లు తెలుస్తోంది.

కొద్దిరోజులక్రితం శ్రీ జాన్సన్ వ్రాసిన లేఖకు శ్రీమతి ఇందిరాగాంధి సమాధానంగా యీ లేఖ వ్రాశారు. కంబోడియాలోనికి వియత్నాంగ్‌వారు ప్రవేశిస్తూవున్నందున అంతర్జాతీయ కంట్రోల్ సంఘాన్ని పునరుజ్జీవింపచేయాలని శ్రీ జాన్సన్ మరల కోరారు.

జెనీవా ఒప్పందం ప్రకారం యీ సంఘానికి పరిమితమైన విధులు మాత్రమే ఉన్నవనీ, తనసరిహద్దులలోనికి అక్రమ ప్రవేశాలు జరిగాయని కంబోడియా నిర్దిష్టమైన ఫిర్యాదులు చేసినప్పుడు మాత్రమే యీ సంఘం చర్య తీసుకోగలదని శ్రీమతి గాంధి తమలేఖలో తెలియజేసినట్లు తెలుస్తోంది.

ఈ సంఘం అధ్యక్షదేశంగా భారతదేశంలను సరిస్తున్న వైఖరికి శ్రీ జాన్సన్ తమ లేఖలో అసంతృప్తిని వ్యక్తంచేసినట్లు, తెలిసింది.

ఈ విషయంపై వచ్చే అపోహలవల్ల భారత,అమెరికాలమధ్య త్రికి సంబంధించిన ఇతర విషయాలు ప్రభావం కనబడ నప్పుడని జాన్సన్ లేఖలో పేర్కొన్నారన్న విషయాన్ని అధికార ప్రతినిధిఒకరు ఖండించారు.

—:o:—

రష్యాకు 10 లక్షల జతల పాదరక్షలు

భారత్-సోవియట్‌ల మధ్య ఒప్పందం

మాస్కో, జనవరి 27—ప్రస్తుత ఇంధన భవనంలో సుమారు 25 యూనియన్‌కు పాదరక్షలు, చేతి వస్త్రపు వస్తువులు, చేతి పనిముట్లు భారతదేశంనుండి సరఫరా చేయటానికై ఒక ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం ప్రకారం మూడు కోట్ల 25 లక్షల రూపాయల విలువ గల 10 లక్షల జతల పాదరక్షలు భారతదేశం సోవియట్ యూనియన్‌కు సరఫరాచేస్తుంది.

మొదటిసారిగా 25 లక్షల రూపాయల విలువగల చేతిపని వస్తువులను భారతదేశం రష్యాకు ఎగుమతి చేస్తుంది.

—:o:—

భారత రాజ్యాంగం అనువాదాలు

వివిధ ప్రాంతీయ భాషలలో ఈ ఏడాదిలోగా తేవాలని సంకల్పం

న్యూఢిల్లీ, జనవరి 27: భారతీయ రాజ్యాంగానికి అన్ని ప్రాంతీయ భాషలలో సరియైయిన అనువాదాలను ఈ ఏడాది చివరిలోగా కేంద్ర న్యాయమంత్రిత్వశాఖ తీసుకొని రాగలదని తెలియవచ్చింది.

రాజ్యాంగం హిందీ ప్రతిని కూడా సవరించడం జరుగుతుంది. దీనికిగాను రాష్ట్రపతి అనుమతి తీసుకుంటారు, మరి అంత చేర్లు కాలంలో అన్ని కేంద్ర శాసనాలు కూడా హిందీలోకి, ఇతర ప్రాంతీయ భాషలలోకి అనువదించబడతాయని న్యాయమంత్రిత్వశాఖ వర్గాల వారు చెప్పారు.

అతి త్వరలో హిందీలో న్యాయ సమాచార పత్రికను ప్రచురించాలని కూడా తలపెట్టారు.

పార్టీనుండి మాజీ ముఖ్యమంత్రి

భగవత్ దయాళ్ శర్మ బర్తరఫ్

హర్యానా కాంగ్రెస్ ఉపసంఘం సిఫారసు

చండీఘర్, జనవరి 27—1967 సార్వత్రిక ఎన్నికలలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నందుకై మాజీ ముఖ్యమంత్రి శ్రీ భగవత్ దయాల్ శర్మను పార్టీనుండి తొలగించాలని హర్యానా ప్రదేశ్ కాంగ్రెస్‌కు చెందిన త్రిసభ్య విచారణసంఘం ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది.

శ్రీ శర్మ కాంగ్రెస్ పార్టీలో కొనసాగటం వలన పార్టీకి బలం చేకూరదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రావ్ బీరేన్ గుప్తకు సమర్పించిన ఒక నివేదికలో ఉపసంఘం స్పష్టం చేసింది.

రాష్ట్ర కాంగ్రెస్ ప్రస్తుత దైన్యస్థితికి కాంగ్రెస్ పార్టీనుండి శాసనసభ్యులు వీడిపోవటానికీ మంత్రివర్గం కుదేలవటానికీ శ్రీ శర్మ కారణమనీ సంఘం అభిప్రాయం వెలిబుచ్చింది.

హర్యానా కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానం ప్రకారం శ్రీ కలిరామ్, శ్రీ హర్మిందర్‌సింగ్, శ్రీ దేవీసింగ్‌లతో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనవరి 2వ తేదీన ఒక విచారణ సంఘాన్ని నియమించారు.

విచారణ సంఘం ఎదుట తమ అభిప్రాయాలను తెలుపవలసిందిగా శ్రీ శర్మను ఆహ్వానించారు. అయితే దీనికి ఆయన హాజరు కాలేదు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈనెల 22 న తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురంలో . ఎస్. యం. కళాశాలకు శంకుస్థాపన చేసినప్పటి దృశ్యం

ఆంధ్రజాయ సమస్యపై భారత, పాక్ ప్రధానుల చర్చ

భారత్ - పాక్ సంబంధాలకు ప్రాధాన్యత

న్యూఢిల్లీ, జనవరి 27—అంతర్జాతీయ పరిస్థితిపై భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్ నేడు 75 నిముషాలసేపు సంభాషణలు జరిపారు.

వీరి చర్చలలో వియత్నాం సమస్య, అమెరికా నౌకను ఉత్తర కొరియా బంధించటం వలన పుట్టుకొచ్చిన పరిస్థితి, యూరప్ భద్రతా సమస్య, భారత—పాక్ సంబంధాలు తలమొలిచినవి.

భారత—పాక్‌సంబంధాలు తాష్కెంట్ ప్రకటన ఆధారంగానే చక్కబడాలని ప్రధాను లిద్దరు భావించారు. రెండు దేశాలమధ్య సంబంధాలు ఈ ప్రకటన ననుసరించి క్రమక్రమంగా చక్కబడాలని శ్రీ కోసిగిన్ భావిస్తున్నారు.

భారత పాకిస్థాన్ మధ్య సంబంధాలు 1965 సంఘర్షణకు పూర్వంవున్న పరిస్థితిని చేరుకొనాలని భారత ప్రధాని శ్రీమతి గాంధి పునరుద్ఘాటించారు.

శ్రీమతి గాంధి శ్రీ అయూబ్‌ఖాన్—మధ్య అధినాయక సమావేశానికి తాము దారి తీసుకొనగలమని శ్రీ కోసిగిన్ చెప్పగలేదని, నేటి సమావేశం అనంతరం ప్రభుత్వ ప్రతినిధి ఒకరు విలేకరులతో చెప్పారు.

నేటి చర్చలలో భారత పాక్ సంబంధాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వబడినట్లు తెలుసు న్నది. ఈ సమస్యపై చర్చను శ్రీమతి గాంధి ప్రారంభించారు.

అమెరికా నౌకను ఉత్తర కొరియా నిర్బంధించటంపై రష్యా ప్రధాని ప్రసంగిస్తూ ఈ సంఘటన స్వల్పమైనదిగా భావించి దానిని ఆ స్థాయిలోనే పరిష్కరించాలని రష్యా భావిస్తున్నట్లు తెలిపారు.

ఒక దేశపు నౌక మరొక దేశపు సముద్ర జలాలలో ప్రవేశించే సామాన్యమైన సంఘటన వంటిదే ఇది అని శ్రీ కోసిగిన్ అన్నారు.

అంతర్జాతీయ సమస్యలు వ్యాప్తి చెందకుండా చేయటమే రష్యా విధానమని శ్రీ కోసిగిన్ బెబుతూ ఈ విధానమే ఇప్పటి కొరియా సమస్యకు వర్తిస్తుందని అన్నారు.

భారత్ పై ఖరి

కొరియా—అమెరికా నౌకపై భారత ప్రధాని ఏ వ్యాఖ్యానము చేయలేదు. భారత ప్రభుత్వానికి ఈ సంఘటనపై ఇంకా వివరాలు అందలేదని ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నారు.

ఉత్తర కొరియా జలాలోకి అమెరికా గూఢచారి నౌక ప్రవేశించిందా, లేదా అనే విషయంపై భారత ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాలేదు.

సోమవారంనాడు ప్రధాను లిరువురూ మరింత సుదీర్ఘ సంభాషణలు జరిపేటప్పుడు ఈ సమస్య తిరిగి ప్రస్తావించబడుతుందని తెలుస్తుంది.

వియత్నాం సమస్యపై శ్రీ కోసిగిన్ ప్రసంగిస్తూ ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబుల దాడిని నిలిపివేయాలని అన్నారు.

ఉత్తర వియత్నాంపై బాంబుల దాడి నిలిచిపోతే సంభాషణలు ప్రారంభం కాగలవన్న విధానాన్ని శ్రీమతి గాంధి పునరుదాటించారు.

—:o:—

ఆంధ్రకు కొత్త గవర్నర్

నూతన నాయర్ నియమితులయ్యే సూచన

కొచిన్, జనవరి 27—కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శి శ్రీ కె. పి. మాధవన్ నాయర్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమించవచ్చునని నే డిక్కడ నిశ్చయనీయంగా తెలుస్తోంది.

ఆంధ్ర గవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్ళై త్వరలో ఈ పదవినుంచి విరమించనున్నారు.

హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ మహాసభల సమయంలో కొత్త గవర్నర్ నియామకాన్ని గూర్చి ప్రధాని శ్రీమతి గాంధి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో చర్చించినట్లు తెలిసింది.

గుజరాత్ గవర్నర్ పదవిని శ్రీ నాయర్‌కు ఇదివరలో ఇవ్వజూపారు. కాని ఆయన వ్యక్తిగత కారణాలపై నిరాకరించారు(యు. ఎస్.ఐ.)

కాశ్మీరుపై బల ప్రయోగం జరగదు

కోసిగిన్‌కు అయూబ్ ఖాన్ హామీ

న్యూఢిల్లీ, జనవరి 27—కాశ్మీరు సమస్యపైగాని పరే సమస్యపైగాని పాకిస్థాన్ బలప్రయోగం చేయబోదని పాక్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ నేడు రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్‌కు పంపిన సందేశంలో హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

భారత దేశంతో సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకొనటానికి పాకిస్థాన్ శ్రద్ధవహిస్తున్నట్లు సూచా శ్రీ అయూబ్ ఖాన్ రష్యా ప్రధానికి తెలియజేశారు.

శ్రీ అయూబ్ పంపిన సందేశాన్ని శ్రీ కోసిగిన్ భారత ప్రధాని శ్రీమతి గాంధికి వివరించారని తెలుస్తున్నది.

పాక్‌తో నిర్మాణాత్మక సంధి జరపాలన్న భారత ప్రతిపాదనను శ్రీమతి గాంధి పునరుద్ఘాటించినట్లు తెలిస్తోంది.

—:o:—

పుదుచ్చేరి కార్మిక మంత్రి తొలగింపు

రాష్ట్రపతి ఉత్తర్వు

పుదుచ్చేరి, జనవరి 26: పుదుచ్చేరిముఖ్యమంత్రి శ్రీ ఫరూక్‌మరికార్ జిల్లాపాల్ రాష్ట్ర కార్మిక, స్థానిక పరిపాలనశాఖా మంత్రి శ్రీ ఎం. కె. జీవరత్నఒడయార్ పదవినుంచి రాష్ట్రపతి తొలగించారు.

ముఖ్యమంత్రి ఈ విషయాన్ని పత్రికల వారికి తెలియజేస్తూ ఇలా అన్నారు: "నా మంత్రివర్గ సభ్యులైన శ్రీ కె. జీవరత్నఒడయార్ పట్ల పని చేసే పుట్టుస్వామి అనే వ్యక్తి 1967 డిసెంబర్ 20 వ తేదీన పుదుచ్చేరిలో ఆయన బంగళాలో హత్య చేయబడిన సంఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరకపడానికి వీలుగా ఆయన (జీవరత్నం) పదవినుంచి తొలగించడం అనివార్యమయింది. ఆయన రాజీనామా చేయడానికి నిరాకరించినందున రాష్ట్రపతి నిన్నటినుంచి రాజరత్నంను మంత్రిపదవిని కొనసాగించే వీలు లేదని ఉత్తర్వు చేశారు."

—:o:—

నాగాలాండ్‌లో కాల్పుల విరమణ

గడువు పెంపు

కోహిమా, జనవరి 27: నాగాలాండ్‌లో కాల్పుల విరమణ గడువును మరో మూడు నెలలు పొడిగించడానికి భారత ప్రభుత్వం అంగీకరించినట్లు, నేడిక్కడ ప్రకటించారు. ప్రస్తుతగడువు ఈ నెల 31వ తేదీకి పూర్తి అవుతుంది.

నాగాజాతీయ మండలి యిటీవల యీ గడువును మరో ఆరు నెలలపాటు పొడిగించాలని కోరింది.

'పెద్దరసం వినియోగం'

ఆయుర్వేద ఫార్మసీల సంఘ సమావేశంలో డా॥ భూషణరావు విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 27: అతిక్షారంతో ఏదేశీ మూలకద్రవ్యం ఇరువుచేసి యితర దేశాల నుండి దిగుమతిచేస్తున్న పాదరసాన్ని సక్రమంగా సరఫరా చేసుకుని సబబుగా సద్వినియోగం చేసుకొన వలసిందిగా యీ రోజు యిక్కడ ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రగ్‌కంట్రోలరు డా: బి. భూషణరావు హెచ్చరించారు.

దేశం మొత్తం మీద వినియోగం అవుతున్న పాదరసంలో సగభాగం ఆంధ్రదేశంలో ముఖ్యంగా విజయవాడ పట్టణప్రాంతంలో వినియోగం అవుతున్నట్లు చెప్పబడుతోంది. రసకర్పూరం, రస సిందూరం తయారుచేసే ఆంధ్ర

...వ్యాల ఐక్యత

(1 వ పేజీ తరువాయి)

స్వాతంత్ర్యం పొందిన దేశాలు వ్యక్తిత్వ సంపన్నమైన ఎదుర్కొనవలసివస్తుంది. ఈసంస్థల వల్ల వాటి స్వాతంత్ర్యం అదేని దేశీయ సమాజం, జాతీయ గీతంగా మారిపోయే ప్రమాదం వున్నది. అలాంటి ప్రమాదం లేకుండా, చొరవను కోల్పోకుండా పై సంస్థలనుంచి కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు గడిచి బయటపడాలంటే విలంభ విధానం అవసరం. రెండు అగ్ర రాజ్యాలు అవలంబించడంతో విలంభ విధానం సాధ్యమయింది అయితే ఈ రెండింటిలో ఒకటి సోషలిస్టు రాజ్యం కావడంతో, బలాబలాల సమస్య సిద్ధాంతమైనదిగా తయారైంది.

అగ్రరాజ్యాలు ఈనాడు ఇరవయి పైచిలుకు దేశాలు పొందగల వాటిని కలిగి వున్నాయి. దీనితో చిన్న దేశాలు తమ బలాన్ని పురస్కరించుకొని కాకుండా, ఎన్నుకొనే అవకాశం దృష్ట్యా అగ్రరాజ్యాలతో వ్యవహరిస్తున్నాయి.

తత్ఫలితంగా సంభవించే పరిస్థితిలో ఆర్థిక సహాయం అనేది కూడా అంతర్జాతీయ పోటీ అంశంగా తయారైనది. కాని ఇప్పుడు సోవియట్ సమాజపు సోషలిస్టు స్వరూపం ప్రభావం అది అందజేసే సహాయంపై కూడా వుంటోంది. ఆ విధంగా సోవియట్ సహాయం భారీ పరిశ్రమలు పనిముట్లవంటి గుర్తు పరిశ్రమలలో తరచూ అర్థమవుతోంది. సోవియట్ సహాయంతో దేశంలోని వివిధ భాగాలలో 14 చమురు మరియు వాయువుల నిక్షేపాలను మనం కనుక్కోగలిగాము. రెండు పెద్ద చమురు శుద్ధి కర్మాగారాలను నిర్మించుకోగలిగాము. రష్యా మనకు 1022 కోట్ల రూపాయల దీర్ఘకాలిక ఋణాన్ని యిచ్చింది. ప్రభుత్వ రంగంలోని 41 పారిశ్రామిక సంస్థల విస్తరణకు, నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సహాయం లభిస్తోంది.

ఇటువంటి సహాయం పరిమాణంకంటే సహాయం స్వరూపం చాలా ముఖ్యమైనది. సహాయాన్ని అమోదించడంకంటే వాణిజ్యాన్ని నెరపడానికి మనకు గల స్వామిత్వే మన ఆర్థిక వ్యవస్థ పటిష్టం కావడానికి తోడ్పడుతుంది. ఇప్పుడిప్పుడే గుర్తిస్తున్నాము. సోవియట్ యూనియన్ చేస్తున్న సహాయం వాణిజ్యంలో కూడినటువంటిదే. సహాయం వాణిజ్యంలో కూడినటువంటిదే. 1955 లో 80 లక్షల రూపాయల మేరకు రష్యాతో మనం చేసిన వాణిజ్యం ప్రస్తుత సంవత్సరంలో 280 కోట్ల రూపాయల మేరకు పెరగగలదని భావిస్తున్నాము. వాణిజ్యం పెరగడమే కాకుండా మన ఎగుమతుల స్వరూపం కూడా వైవిధ్యం చెందుతోంది. మిలాయ్ ఉక్కు కర్మాగారం ఉత్పత్తులను రష్యా కొనుగోలు చేయడాన్ని ఎక్కువ చేసే విషయం పరిశీలనలో వుంది.

రాజకీయ రంగంలో కూడా పెక్కు [illegible] రష్యాల మధ్య [illegible] విషయాలలో అంగీకారం వున్నది. [illegible] ప్రపంచంలో సంక్షోభ సూత్రాలు [illegible] ఉభయ దేశాలకు విశ్వాసం వుంది. [illegible] విధంగా మన రెండు దేశాలమైత్రి [illegible] సహకార, రాజకీయ అవగాహనలతో [illegible] పటిష్టమైన ప్రాతిపదికపై నిర్మ [illegible].

[illegible] ప్రాతిపదిక ఏర్పడని రోజుల్లో రెండు దేశాల మధ్య సంబంధాలు లాంటివి ప్రాయంగా వున్న రోజుల్లో భారత—రష్యా సాంస్కృతిక సంఘం ఆవిర్భవించింది. ఆ తర్వాత సంభవించిన పరిణామాలను చూస్తే అవి గమనించినట్లు అధి అంత ముఖ్యమైన పాత్రను కాకపోయినా, సహాయమైన పాత్రను నిర్వహించాయి.

భారత, సోవియట్ మైత్రి ఉభయుల ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలలో ఈ సంస్థ స్థాపకుల దూరదృష్టికి మెచ్చుకోక తప్పదు.

సంస్కృతి అనేది ఆర్థిక సంబంధాల పునాదులపై నిర్మించవలసిన బ్రహ్మాండమైన వ్యవస్థ అయినప్పటికీ, అంతర్జాతీయ వేళ్ళ పాతుకొనిపోయిన ఈ సమాజంలో భారత—సోవియట్ సాంస్కృతిక సంఘంవంటిది ఉభయ సమాజాలలోని మమలిక విలువలను, ఆశయాలను మరింతగా అవగాహన చేసుకొనేట్లు చేయడానికి కృషి జరుగవలసివుంది.

దురదృష్టవశాత్తు సంస్కృతి అనేదాన్ని లలిత కళలే అని భావించడం జరుగుతోంది. మన దేశంలో కొన్ని సంవత్సరాలుగా సాంస్కృతిక కార్యక్రమాలు అంటే వినోద కార్యక్రమాలు అని చెబుతున్నారు. అయితే ఇలాంటి సమూహాలు సంస్కృతికి మరింత ఉదాత్తమైన అర్థాన్ని కల్పించాలి.

నాగరికత అనేది మానవుడు తన చుట్టు పట్ల పరిస్థితిని ఆజ్ఞాయిషిలోకి తెచ్చుకోడానికి చే ప్రయత్నం ఫలితంగా సంభవిస్తుంది. కాగా సంస్కృతి అనేది మానవుడు తన సొంత భావాన్ని అదుపులో పెట్టుకొనడానికి చేసే ప్రయత్నం ఫలితంగా వస్తుంది.

ఆటోబరు విప్లవం సోషలిస్టు పరిశ్రమల [illegible] దారితీసింది. ఆర్థికంగా కొల్లగొట్ట [illegible] సాంఘిక అన్యాయం జరగకుండా [illegible] సంపదను సృష్టించడానికి అవకాశం [illegible] ఏర్పడింది.

సాంఘిక న్యాయం, సమానార్థికావకాశాలు [illegible] పోయినట్లుకూడా అందుకు మార్గాలు [illegible] వున్నాయి. అయితే సమస్య ఏమిటంటే మానవుని వ్యక్తిత్వానికి దెబ్బ తగలకుండా [illegible] ఎలా అన్న ప్రశ్నను సాధించడం. [illegible] మానవుని బహుముఖ వికాసాలు [illegible] తీరు తెన్నులు, సామాజిక వ్యవస్థలో [illegible] మానవ సమాజంలోకి పాతుకుపోయిన [illegible] కూడా చాలా అవసరం. [illegible] జీవనాన్ని సాధించాలంటే కొత్త మనిషి [illegible] తమ అవసరం అని మార్క్స్ అన్నాడు. [illegible] మనిషిని తయారు చేసే బాధ్యత [illegible] వున్నది. సోవియట్ యూనియన్ [illegible] లోపలి రహస్యాలు తెలుసు [illegible] మధ్యలో మన సొంత సంస్కృతి [illegible] అనుభవాలను తెలుసుకొన్నది. [illegible] వారందరికీ [illegible]



పిశోఖుష్టుంలో ఈ నెల 23 వ తేదీన భారత్ సోవియట్ స్నేహితుల సమావేశంలో మాట్లాడుతున్న వైస్-అడ్మిరల్ ఎ. కె. చటర్జీ

ఆదర్శప్రాయమైన సోవియట్ ప్రగతి

శ్రీ డి. ఎస్. రెడ్డి స్వాగతోపన్యాసం

గుంటూరు, జనవరి 28: పాంతికత, శాస్త్రీయ రంగాలలోను, యితర రంగాలలోను సోవియట్ యూనియన్ చేస్తున్న కృషి యితరులకు ఆదర్శప్రాయమైనదని భారత్—సోవియట్ సాంస్కృతిక సంఘం ఆంధ్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. రెడ్డి పేర్కొన్నారు. సంఘం 8వ జాతీయ మహాసభలో స్వాగతోపన్యాసమిస్తూ చెప్పారు.

మహత్తరమైన అక్టోబరు విప్లవం తర్వాత సోవియట్ యూనియన్ ఎన్ని ఆటంకాలు వచ్చినప్పటికీ, బహుపోలని యితర దేశాలతో సమానంగా అన్ని రంగాలలోను ప్రగతిని సాధించినదని, ఏ దేశచరిత్ర చూచినా అర్థశతాబ్దంలో యింత పురోగతి జరుగ లేదని ఆయన అన్నారు.

సాంఘిక తత్వం మూలంగా ప్రభావితమైన రష్యన్ ప్రజల జాతీయత్వం, క్రమశిక్షణ, కష్టించి పనిచేసే లక్షణం మూలంగా రష్యా ఈ ప్రగతిని సాధించడానికి వీలయిందని ఆయన అన్నారు. "ఇది మనకు ఒక గుణపాఠం. శుభ ప్రదమైన భవిష్యత్తు కోసం యీ నాడు త్యాగాలు చేయడానికి ప్రజలు కృతనిశ్చయులం కాకపోయినట్లయితే పనే శాలనుంచి నిష్క్రమించిన రీతిలో పెద్ద ఎత్తున ఎంత సహాయం [illegible] సహాయం మీద ఆధారపడడంవల్ల, ప్రయోజనం సుండదనే విషయాన్ని రష్యా సాధించిన ప్రగతి మనలను గుర్తించేటట్లు చేస్తుంది.

"సోవియట్ యూనియన్ తన సైనిక, ఆర్థిక సాధనాలను శాంతియుత సహజీవనం, సహకార సూత్రాలద్వారా ప్రపంచశాంతి పరిరక్షణకు వినియోగిస్తోంది.

"ప్రపంచశాంతి, రాజ్యాలమధ్య సహకారం అనే ఉమ్మడి లక్ష్యాల సాధనలో మనితోను, దాని వెలుకల కూడా భారత్, సోవియట్ యూనియన్ దేశాలు కలసికట్టుగా పనిచేస్తున్నాయి."

విద్యనభ్యసించడం ఏ కొద్ది మంది హక్కు కాదని గుర్తించిన మొదటి దేశం రష్యా అని ఆయన అన్నారు. అక్కడ ఉపాధ్యాయునికి మంచి ప్రతిపత్తి వున్నదన్నారు.

కాని ఈ నాడు భారత దేశంలో ఉపాధ్యాయునికి వచ్చే వేతనంకాని, ప్రతిపత్తిగాని గౌరవప్రదమైనవిగా లేవన్నారు.

మన రెండు దేశాల మధ్య నెలకొనివున్న మైత్రి సంబంధాలు ప్రపంచ శాంతి పరిరక్షణకు ఉపయోగపడడమే కాకుండా, మన దేశ ఆర్థిక, వ్యవసాయిక పురోగతికి ప్రముఖంగా తోడ్పడ్డాయన్నారు.

"ఉస్మానియా విశ్వవిద్యాలయం రష్యాల్లో ఎన్నో లాభాలను పొందుతోంది. ఉపాధ్యాయుల శిక్షణలోను, సాధన సంపత్తిలోను రష్యా సహాయం చేస్తోంది.

"కళలు, సంస్కృతిద్వారా ఉభయదేశాల ప్రజలను సన్నిహితం చేయడానికి వీలవుతుంది. రాష్ట్రసన్నిహితం చేసే బాధ్యత భారత్—సోవియట్ సంస్కృతిక సంఘాలవంటి అధికార సమూహాలకు సంబంధించినది.

"పరస్పర లవగాహనద్వారా ఉభయ దేశాల ప్రజల సంబంధాలను పటిష్టం చేయడంలో ఈ సంఘానికి ప్రముఖ పాత్రవుంది.

"ఆహ్వాన సంఘం లక్ష్యాన్నిగా వీరందరకు స్వాగతం యివ్వడానికి చేసేంలో సంతోషిస్తున్నాను."

జాతీయ మహాసభ

భారత—సోవియట్ సాంస్కృతిక సంఘం మొదట 1952 లో డాక్టర్ బాలగంగాధర తిలక్ నేతృత్వంలో కలసి స్థాపించారు. సమావేశ సందర్భాన్ని పురస్కరించుకొని [illegible] ప్రచురణాన్ని నిర్మించడానికి సంఘం కృషి చేయవలసివుంది. దానికోసం తరుణంలో తాము సంతోషిస్తున్నట్లుగా విధంగా వారందరిని రక్షిస్తిస్తాడానికి మనం ప్రయత్నించాలి. ఈ సంతోషం కొందరికి జనులకు ప్రపంచంలో లభ్యమవుతుంది. మరి కొందరికి అంతర్జాతంగా లభ్యమవుతుంది. ఏమైనా అయితే అవసాలు వుండాలి. సంస్కృతి పరులు ఇవి.

మానవుని సమస్య విభిన్న సమాజాలను చెందినవి గానుండగా, విశ్వాసికి సంబంధించిన సమస్యగా తయారవుతున్నందువల్ల సాంస్కృతిక కార్యక్రమాలను ఆ స్థాయికి తీసుకుని వెళ్లవలసి వుంది. భారత—సోవియట్ సాంస్కృతిక సంఘం ఇందుకు ప్రయత్నించగలదని నేను [illegible] సుగలదనటంలో సందేహం లేదు.

16 ఏండ్లనుంచీ ఇప్కాస్ కార్యక్రమాలు, గోష్ఠులు, ప్రతినిధి మార్పిడి పరస్పరం ఏర్పాటుచేయడం, సోవియట్ ఫిల్మ్స్ ప్రదర్శనలు తదితర కార్యక్రమాల ద్వారా భారత్—సోవియట్ ప్రజల సుదృఢ ఆప్యాయత, మైత్రి పెంపొందించడంలో ఇప్కాస్ జరుపుతున్నది. ఇప్కాస్ జాతీయ మండలిలో వివిధ రంగాలకు చెందిన 300 మంది ప్రముఖులు సభ్యులుగా వున్నారు.

ఈ మహాసభలో పాల్గొనే వారిలో, ప్రముఖ రాజకీయ నేతలు, కళాకారులు, వేదాంతులు వున్నారు. శ్రీమతి అరుణా అసఫ్ అలీ, శ్రీ అర్జున్ అరోరా, శ్రీ కె. డి. మాలవ్యా, శ్రీ రమేశ్‌చంద్ర, ప్రముఖ రచయితలు రత్నాకర్ శివశంకర పిళ్లై, జి. శంకరకురుప్ మహాకవి శ్రీ శ్రీ, శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు, మదర్ యూనివర్శిటీ ప్రొఫెసర్—వాస్తవ్ డాక్టర్ మీనాక్షి సుందరం, ప్రముఖ న్యాయవాదులు మోహన్‌కుమార్ మంగళం సుబ్రహ్మణ్యన్ పిళ్లై, సినీనటులు జగ్గయ్య, బలరాజసహానీ వున్నారు.

రష్యాలోని సోవియట్ భారత సంస్కృతి సమాచారం సంఘంతో ప్రాతినిధ్యం వహించే ఉన్నత స్థాయి ప్రతినిధివర్గం ఈ మహాసభకు హాజరవుతున్నది. ఆరుమంది సభ్యులు గల ఈ ప్రతినిధి వర్గానికి జార్జియా నుండి శాంత మంత్రి శ్రీ గిగోవ్లీ నాయకత్వం వహిస్తున్నారు.

ఇంకా ప్రొఫెసర్ తెల్యాషేవ్, శ్రీమతి ఎ. యుక్సాలా, డాక్టర్ గుర్యేవ్, ఢిల్లీలో సోవియట్ రాయబార కార్యాలయం ప్రథమ కార్యదర్శి శ్రీ దానిలోవ్ ఈ ప్రతినిధి వర్గంలో వున్నారు. ఇంకా ఈ సభకు పక్షి సోవియట్ ప్రముఖులు మద్రాసులో రష్యన్ కాన్సుల్ జనరల్ శ్రీ కొనోరిన్, మద్రాసు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీలనుంచి అనేక సైన్స్ కాన్సుల్సు, ఉస్మానియాలో సోవియట్ ప్రొఫెసరులు, హైదరాబాదులో సోవియట్ సహాయంతో నిర్వహించబడే ప్రాజెక్టులలోని దాదాపు 20 మంది సోవియట్ ఇంజనీరులు వున్నారు.

సోవియట్ యూనియన్ సాంస్కృతిక బృందం ఒకటి, మహాసభలో హాజరయ్యేవారి కోసం సాంస్కృతిక ప్రదర్శనాలను 50 సంవత్సరాల సోవియటు ప్రగతిని వెల్లడించే విధంగా నిర్వహిస్తారు. అలే విధంగా, భారతీయ కళాకారులు కూడా, ముఖ్యంగా ఆంధ్ర దేశ సాంప్రదాయ ప్రతిబింబకాలంతో సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తారు.

జాతీయ మండలి నిర్ణయాలు చేసిన ఉప సంఘాల నివేదికల పరిశీలన జరిగి, ఉభయ దేశాల మధ్య ప్రతినిధివర్గాలు సంప్రదింపులు సంటి కార్యక్రమాలు ఇంకా పటిష్టం చేసేందుకు పద్ధతులు తెలుసుకునేందుకు సైనివేదికల పరిశీలన జరుగుతుంది చేస్తుంది.

భారత సోవియట్ మైత్రికి ఎంతో సేవ చేస్తున్న "సోవియట్ భూమి" ఈ సంవత్సరం 10 వ వార్షికోత్సవం జరుపుకొన్నది. భారత్‌లో ఈ పత్రికకు ఒక ప్రత్యేక రూపాందించటం కూడా జరుగుతుంది.

(1) భారత సోవియట్ మైత్రి—ప్రపంచ శాంతి, (2) భారత్—సోవియట్ ఆర్థిక సహకారం, స్వదేశం పోషక ఆర్థిక వ్యవస్థ, అనే రెండు విషయాలపై చర్చ సదస్సులు జరుగుతాయి. ఇందులో ప్రముఖ సోవియట్, భారత వక్తలు పాల్గొంటారు.

భారతీయ, భాషా సమస్యలపై సోవియట్ యూనియన్ అనుభవాల గురించి సోవియట్ ప్రతినిధివర్గం సభ్యుడు డాక్టర్ గుర్యేవ్ ఉపన్యసిస్తారు.

ఉపరాష్ట్రపతి జి. వి. గిరి, డాక్టర్ కె. ఎల్. రావు, డాక్టర్ వి. కె. ఆర్.వి. రావు, శ్రీ కామరాజ్, శ్రీ నిజలింగప్ప, శ్రీ అనంతశయనం అయ్యంగార్, శ్రీ సంబూర్ణానంద్, మున్నగువారి శుభాకాంక్ష సందేశాలు అనేకం అందినవి. సోవియట్ యూనియన్‌లో భారత రష్యా మైత్రి సంఘం వివిధ శాఖలనుంచి కూడా శుభాకాంక్ష సందేశాలు వచ్చాయి.

సోవియట్ జీవితం గురించిన ఒక ఫోటో ప్రదర్శనకూడా ఏర్పాటుపుతుంది. ఉభయ దేశాలలోని 70 కోట్ల ప్రజల మధ్య మైత్రి పెంపొందించటంలో ఇప్కాస్ నిర్వహిస్తున్న ప్రముఖ పాత్రను ఈ మహాసభ [illegible] గుర్తించటంలో సందేహం లేదు.

మధ్యప్రదేశ్ మంత్రివర్గం

(1 వ పేజీ తరువాయి)

జనసంఘం కార్యవర్గం సమావేశమవుతోంది. రాష్ట్ర మంత్రి వర్గంలోని జనసంఘం మంత్రులు, అఖిలభారత జనసంఘం కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషి ఈ సమావేశంలో పాల్గొంటారు.

పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డుతో పాడబడిగా సమాలోచనలు జరిపి, నిన్న ఇప్కాయ ఎలిగి వచ్చిన శ్రీ ఠాకరే, పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, పార్లమెంటరీ బోర్డు ఈ విషయాన్ని రాష్ట్ర పార్టీకి వదిలి పెట్టిందని తెల్పారు.

సంయుక్త విధాయక్ దళ్‌లో భాగస్వాములుగాఉన్న సంయుక్త సోషలిస్టుపార్టీ, మితవాద కమ్యూనిస్టుపార్టీలు కూడా దళ సభ్యులు చేస్తున్న తీరు తెన్నులను నిమిత్తిస్తున్నప్పటికీ, దళ్‌లో ఉండటమా, ఉపసంహరించు కొనడమా అన్న విషయాన్ని తేల్చుకొనడానికి ప్రత్యేకమంగా జనసంఘమే పూనుకొన్నది. 34 మంది సభ్యులు గల రాష్ట్ర మంత్రి వర్గంలో జనసంఘం మంత్రులు ఎనుగురు ఉన్నారు.

శాసనసభలోని మొత్తం 296 మంది సభ్యులలో 170 మంది సంయుక్త విధాయక్ దళ్‌కు చెందినవారు. వీరిలో 63 మంది జనసంఘం సభ్యులు. అయితే కాంగ్రెసు పార్టీ నుంచి నైదొలగి వచ్చిన సభ్యులతోనూ, రాజ మాత విజయ రాజేసిందియా అనుయాయులతోనూ ఏర్పడిన ఐక్యసంఘటన లోక్ సేవక్ దళ్, సంయుక్త విధాయక్ దళ్ భాగస్వాములన్నంటితోనూ చెప్పదగి. దానిలో 87 మంది సభ్యులు ఉన్నారు.

శాసన సభ మరో మూడు నాలాలో సమావేశం కావున్న ప్రస్తుత తరుణంలో జనసంఘం బెదరింపు ఇక్కడ రాజకీయ వర్గాలవారికి ఆశ్చర్యం కలిగించింది. శాసన సభ్యులు పెద్ద సెట్టున పార్టీలు మారుతున్నప్పుడు గత నెలరోజులుగా సంయుక్త విధాయక్ దళ్, ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెసు పార్టీ కూడా చెప్పుకొంటూండటం ఇక్కడ గమనార్హం అవుతోంది.

శాసన బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి 19 వ తేదీన ప్రారంభం కావలసి ఉంది.

సంయుక్త విధాయక్ దళ్ ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు "కార్యక్రమానికి అనుగుణంగా" లేవనీ, అవినీతి, అస్థిరత పెచ్చు పెరుగుతున్నవనీ, సంయుక్త విధాయక్‌దళ్‌లోని వివిధ పార్టీల మధ్య సామరస్యత కొరవడుతున్నదనీ శ్రీ ఠాకరే తెల్పారు. అంతే కాక ప్రజల శ్రేయస్సుకు తోడ్పడే కార్యక్రమాలు కట్టుదిట్టంగా అమలు జరగడం లేదని కూడా చెప్పారు.

ఉద్యోగుల ఆరోగ్య భీమా చట్టం సవరణ

28వ తేదీనుంచి పూర్తిగా అమలు

న్యూఢిల్లీ, జనవరి 28: 1966లో ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకంచట్టం సవరించబడ్డది. అయితే మార్చి 17, 1967 నాటినుంచి అందులోని కొన్ని అంశాలను మాత్రమే అమలు చేయడం జరిగింది.

సవరణ చట్టంలోని మిగతా అంశాలను 1968 జనవరి 28 నుంచి అమలు చేస్తారు. దీనితో యీ చట్టం మొత్తం సవరణ అమలు చేసినట్లుఅవుతుంది.

ఈ సవరణవలన కొన్ని సౌకర్యాలు పరిశీలించి సరళంచేయబడినాయి. పథకంయొక్క పర్యవసానం విస్తరింపబడినది.

1. ఉద్యోగి అనే నిర్వచనాన్ని 500 రూ. వేతనందాకా పెంచారు.

2. రోజువారీ "జీతం" 1—50 అయిన వారికి కూడా భీమా విరాళము మినహాయించారు. ఇది ఇప్పుడు రూపాయి వరకు పరిమితి గావున్నది.

3. అనారోగ్యం, తనపైన ఆధారపడిన వారికి సంబంధించి యిచ్చే సౌకర్యాలను విస్తరించారు. లోగడకన్నా యిది 25 శాతం దాకా పెరిగింది.

4. ఉద్యోగ భీమా దారులకు కొత్తగా "అంత్యక్రియాభత్యం" నూరు రూపాయల దాకా ఏర్పాటు చేయబడినది.

5. ప్రసూతి సందర్భంగా యిచ్చే సౌకర్యాలు గర్భస్రావం, లేదా తత్సంబంధమైన వ్యాధి విషయాలలోను ఆదువారాలు, ఒకమాసం ఆవరు సలో కల్పించబడినాయి.

ఇంకా ప్రసూతి, అనారోగ్యం మున్నగు వాటి విషయాల్లో లభ్యమయ్యే సౌకర్యాల నిబంధాల సడలింపు వాటిని లెక్కలు కట్టే విధానంలో సరళత ఏర్పాటు చేయబడ్డాయి.

గొట్టపు బావుల పథకం

హైదరాబాద్, జనవరి 28: ఆంధ్రప్రదేశ్‌లో తూర్పుగోదావరి జిల్లాలో గొట్టపు బావుల పథకం ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వంఆంగీకరించినట్లు ఎం.పి.రాజ కొమ్మారెడ్డి సూర్యనారాయణ ద్వారా తెలుస్తున్నది.

ఇంకా యీ విధంగా తెలుస్తోంది: కేంద్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ కె. ఎల్. రావు శీఘ్రపరి నాలుగవ తేదీనాడు విమానంలో ఒక అమెరికా నిపుణుని కూడా తీసుకుని వస్తారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన వారు పశ్చిమ గోదావరి జిల్లాలోని చింతలపూడి వెళ్తారు. ఈ పర్యటనలో రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ సిద్దారెడ్డి ఎం. పి. కూడా వుంటారు.

పావులు & గోడౌనులు

దేవరాజముదలియార్, పార్క్‌టౌన్, మద్రాసు—3 నందుగాని, దానికి సమీపమునందునగాని సుమారు 400 చదరపుగజముల స్థలమును సూచనము—దగ్గరగల కాపలాను పనిచేయుటకు వీలుగల 226 C.O అంత్యోదయ, నెం. 7 తంబుచెట్టి వీధి, మద్రాసు—1 కు వ్రాయండి.

కాపరులను

నెలకు రు. 100 నుండి 500 వరకు సంపాదించుటకు పార్ట్ టైం పని. [illegible] కుటుంబ [illegible] ఇంటి తయారీకి [illegible] వ్రాయండి.

Kirti Textile Mills, Ara Mohalla, Ludhiana.

భారత ప్రభుత్వము, ఆహార వ్యవసాయశాఖ

[illegible] నిత్య వినియోగపు [illegible] యులాలు, జామ్స్, డబ్బాల్లో నిల్వచేసిన [illegible] మరియు తయారైనవి డబ్బాలో నిల్వచేసిన పండ్ల గాంధీ, సాసేజీలు, పాడుపంటివి డబ్బాల్లో నిల్వచేసిన లేదా, హైడ్రోజనేటెడ్ వెజిటేబుల్ కాయగూరలు, పాడిపరిశ్రమలో తయారైనవి (డబ్బాలో నిల్వచేసిన పిల్లి, గడ్డపాలు, ఆవు పాలపొడి, డబ్బాలో నిల్వచేసిన జున్ను ఎండిన) పాలపొడి, ఉడకించిన తీపిపదార్థములు, కాఫీపొడి, కోకోపొడి, (తాగే చాక్లెట్, బిస్కెట్లు రస్క్ బిస్కెట్లు, ఆరోగ్యాన్నములు, పప్పు, (తినేలు అన్నిరకము లైన పప్పులు, బార్లీ) పండుపండు, గానుపండ్లు, పప్పుపిండులు, తమ పేర్లు రిజిస్టరు చేయించుకొనదలచు పార్టీ జనులు, ఏప్ రైజిస్ట్రార్ ఆఫ్ పేటెంట్స్, మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ & అగ్రికల్చర్ (ఆహార శాఖ) అగ్రి పర్చేస్ అప్లికేషన్, న్యూ ఢిల్లీ, వారికి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇందులో ఆహారధాన్యము, పప్పులు, ఎండపండ్లు, గానుగింపండి తప్ప మిగిలినవన్ని ఉత్పత్తిదారులమండియే, ఇతరులు కొనుగోలు చేయు [illegible] పప్పు, వారిని రలాగాల పెట్టెల్లు దరఖాస్తులు అందుకొనవలెను. అవక్తిగల పార్టీలు, రిజిస్ట్రేషనుకు అడ్మిన్ (స్టేట్ ఆఫీసరు, మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ & అగ్రికల్చర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్, అగ్రికల్చర్ అండ్ వెటినేషన్, క్రిషిభవన్, న్యూఢిల్లీ వారికి దరఖాస్తు చేయవలెను. అందులో వారు డిపోను సర్వీసులకు నవ్వలు చేయుటకు [illegible] davp. 537(155)/67.



దక్షిణ రైల్వే టైమ్ టేబిల్సు

నందు ఫీజు పరిమితం యివ్వడి

స్థ. వివరములు	ఇంగ్లీషు రు.	తమిళం రు.	తెలుగు రు.	కన్నడం రు.	మలయాళం రు.	హిందీ రు.
మొదటి కవరు	4,0 0	1,00	900	600	900	400
మొదటి కవరు లోపైపు	900	750	375	150	200	150
వెనుక కవరు లోపైపు	750	600	340	150	200	115
వెనుక కవరు	2. 0	8 0	400	250	325	200
మొదటి పేజి	900	450	375	2.5	300	190
లోపైపు పేజీలు						
పూర్తి పేజి	600	300	150	115	150	90
అర్ధ పేజి	375	190	90	70	90	55
పావు పేజి	225	1 5	50	40	50	30
1/6 పేజి (పోలీసుకు మాత్రం)	120	60	30	25	30	20
తదవటి పేజి	750	415	300	....	...	...
మ్యాపునకు యెదురు పేజి	9 0	450	300	190	300	150
మ్యాపునకు తరువాత పేజి	750	400	....	....	...	...
మధ్యభాగము	అన్ని భాషలకు కలిపి రు. 600/-					

[illegible] కావలసినవారు వ్రాయండి. ది కమర్షియల్ పబ్లిసిటీ ఆఫీసరు, దక్షిణ రైల్వే, పార్క్‌టౌను, మద్రాసు-3.

చిత్తూరులో కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

వాహనాలను, ప్రభుత్వ బస్సును కలిపి సుమారు 12 దాకా తగులబెట్టబడినట్లు కూడా తెలుస్తోంది.

నిన్నటినుంచి పట్నములో పరిస్థితి ఉద్రిక్తముగా వున్నందువల్ల 144వ సెక్షన్ విధించారు.

ఇతర బందోబస్తు చర్యలన్నింటిని కట్టుదిట్టంగానే అధికార్లు తీసుకున్నారుగాని నిన్న సాయంకాలం ఒక అల్లరి గుంపు పట్నంలో వున్న రైల్వే [illegible] దాడి చేయడానికి యత్నించారట కొన్ని [illegible] పట్టాలు కూడా ధ్వంసం చేసి [illegible] ప్రయత్నం జరిగింది.

చూస్తుండగానే [illegible] గాలివానవలె ప్రబ్బాండంగా పెరిగిపోతున్నట్లుగా [illegible] పెట్టడానికి పోలీసులకు అసాధ్యంగా తయారైంది. ఈ పరిస్థితితో గత్యంతరం లేక అక్కడ పోజర్చిన పోలీసు బృందానికి కాల్పులు జరుపవలసివచ్చినదని తాలూకా మెజిస్ట్రేట్ అభిప్రాయపడ్డారు.

మొదటి రవుండు పల్ల ఫలితంలేకపోగా, రెండవ రవుండు కాల్చారు. రెండవసారి కాల్పులలో 5 గురికి గాయాలైనాయి. అందులో ఒకరు ఆసుపత్రికి వెళ్తూ వుండగా మరణించారు. మరొక వ్యక్తి ఆసుపత్రిలో మరణించారు.

ఈ కాల్పులలో బాధితులకు కరెక్టుగా వెంటనే ఆర్థిక సహాయం సంజూరు చేశారు. ప్రస్తుతం నగరంలో పోలీసు బందోబస్తు మరింత పటిష్టంగా చేశారు. పోలీసులు నిరంతరం గస్తీ తిరుగుతున్నారు.

ధరల వాటా పథకం ద్వారా చెరకు రైతులకు ప్రోత్సాహం

కేంద్రానికి ఆంధ్ర ప్రతినిధి వర్గం విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 28: పెద్దరైతులకు చెరకును ఇతోధికంగా సరఫరా చేయడానికి రైతులను ప్రోత్సహించేందుకు చెరకు ధరను సర్కార్ ఉత్పత్తిధరతో ముడిపెట్టి, ఆ విధంగా ధరలను పెంచే పథకాన్ని అనుసరించాలని ఆంధ్ర చెరకు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధి వర్గం భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ పద్ధతి దేశంలోని చెరకు పండించే కొన్ని ప్రాంతాలలో ఏకోన్నత రూపంలో అమలులో వున్నదనీ, ఈ పథకంక్రింద చక్కెర ఉత్పత్తి దారులకు ప్రాసెసింగ్‌ఛార్జీలను హెచ్చుతగ్గులతో చెల్లిస్తున్నారనీ, దీనివల్ల ఫ్యాక్టరీలు, ఉత్పత్తి దారుల ప్రయోజనాల మధ్య సంఘర్షణ తలయెత్తడం లేదని ఈ ప్రతినిధి వర్గం పేర్కొన్నది.

ఈ పథకం ప్రకారం చెరకు ఉత్పత్తి దారులకు టన్నుకు 110 రూపాయల చొప్పున (రాష్ట్రప్రభుత్వ సిఫారసు మేరకు) ఇస్తూ, దానితోపాటు స్పెంటార్ చెక్కెరకు సగటు ధర అయిన 220 రూపాయలలో 50 శాతం ధరను చెల్లించాలని కోరారు.

భారత ప్రభుత్వం చేపట్టిన కొత్త చక్కెర విధానం ఆశించిన ఫలితాలను సాధించలేదని, బహిరంగ మార్కెట్‌లో పక్కెర ధర కిలో 3—50 నుంచి 5—50 రూపాయల వరకు వున్నదని, అందునేత చెరకు ఉత్పత్తి దారులు తమ సరకును బెల్లానికి మళ్లించకుండా తప్పించేందుకు ధరలవాటా పద్ధతిని ప్రవేశపెట్టాలని ఈ ప్రతినిధి వర్గం సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

ఈ ప్రకటన మీద కిర్లంపూడి చక్కెర మిల్లుల చెరకు ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి శ్రీ కె.వి. కొండలరావు, సామర్లకోట చెరకు ఉత్పత్తి దారుల సంఘం కార్యదర్శి శ్రీ వెన్న సూర్యారావు, ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తి దారుల సంఘం కార్యదర్శి శ్రీ ఎమ్. భావనారాయణ సంతకాలు చేశారు.

బీహారులో మధ్యంతరం

దక్షిణాదిలో హిందీ జాతీయ భాషకావడం తథ్యం

శ్రీ నిజలింగప్ప ప్రకటన: హిందీయేతర ప్రజల అనుమానాల నివృత్తికి కృషి

న్యూఢిల్లీ, జనవరి 28 :

మద్రాసు ప్రభుత్వం హిందీతో సమేయం పెట్టుకోనరాదని నిశ్చయించినప్పటికీ మద్రాసుతోసహా దక్షిణాదిలో హిందీ తప్పక జాతీయభాష కాగలదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

అయితే హిందీని అందరికీ ఆమోదయోగ్యం అయేటట్టు చేయడానికై హిందీయేతర ప్రాంతాల ప్రజలలో నెలకొన్న కొన్నినంజేహాలను నివృత్తి చేయవలసి వుందని ఆయన అన్నారు. మనమంతా హిందీని జాతీయ భాషగా ఈవరకే ఆమోదించామని ఆయన తన గౌరవార్థం జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

సందేహాలను నివృత్తి చేయడానికి కాంగ్రెస్ అధ్యక్షునిగా తాను శాయశక్తులా కృషి చేయజూనని, శ్రీ మొరార్జీ దేశాయ్‌వంటి ఇతర కేంద్ర ప్రభుత్వ నాయకులు కూడా ఇందుకు కృషి చేయగలరని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు. ఇది ప్రభుత్వం బాధ్యత, పార్టీ బాధ్యత కూడాదని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ యువజన సంస్థ ఆధ్వర్యాన విద్యాపైన ఈ సభకు ఉప ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ అధ్యక్షత వహించారు.

గతించిన సార్వత్రిక ఎన్నికలనుంచి పాఠాలు నేర్చుకొని, దేశశ్రేయస్సుకోసం పార్టీని పటిష్టం చేయాలని కాంగ్రెసు వాదులను శ్రీ నిజలింగప్ప కోరారు. నాల్గవ సార్వత్రిక ఎన్నికలకు ముందు వున్నంత పటిష్టత ఇప్పుడు మనకు లేదని కాంగ్రెస్‌వాదులు తెలుసుకోవాలని, కాంగ్రెస్‌వాదులు "సక్రమంగా" వ్యవహరించాలని వాంఛిస్తున్నందు వల్లనే ప్రజలు పార్టీకి ఒకపాటం నేర్పారని అన్నారు.

కాంగ్రెస్‌వాదులు ఉదాసీనతను విడిచిపెట్టి నవాలును ధైర్యంగా ఎదుర్కొని, మానవతతో ప్రజల పట్ల తమ కర్తవ్యం నిర్వహించి, ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకోవనిచో పార్టీ మరింత బలహీనపడగలదని ఆయన హెచ్చరించారు.

శ్రీ మొరార్జీ ప్రసంగం

శ్రీ మొరార్జీ దేశాయ్ మాట్లాడుతూ పట్ల అధిక బాధ్యతకల కాంగ్రెస్ [illegible] సమస్యలు రేకెత్తించక, ప్రస్తుత [illegible] పరిష్కారానికి సహకారాన్ని, సమ [illegible] అందజేయడం ద్వారా కాంగ్రెస్ అధ్య [illegible] తీర్చి చేయడంలో ఆయనకు [illegible] పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

దేశ శ్రేయస్సు, ప్రజల శ్రేయస్సు [illegible] కాంగ్రెస్‌వారులు విభేదాలు విస్మరించి, సమైక్యంతో, క్రమశిక్షణతో కృషి చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పరిపాలించడానికి ఏర్పడిందికాదని, భారత్‌ను సంఘటితంగా, పటిష్టంగా, సౌభాగ్యవంతంగా రూపొందించడానికి, అందరికి సమాన హక్కులు కల్పించి సాంఘిక ప్రతిపత్తి కల్పన లక్ష్య సాధనకు ఏర్పడిందని ఆయన వివరించారు.

ఉమ్మడి కృషి: శాస్త్రిరాజ్ సూచన

మద్రాసు, జనవరి 26 : భాషాసమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కనుగొనడానికి అన్ని రాజకీయపక్షాలు కలిసి పనిచేయాలని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ కామరాజ నేడిక్కడ సూచించారు.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీవారు మద్రాసుబీచ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో శ్రీ కామరాజ ప్రసంగిస్తూ, భారత రిపబ్లిక్ శక్తికైనే ప్రజలశక్తి ఆధారపడి వున్నదన్న విషయాన్ని గమనించాలని, దేశ సమైక్యతకు హానికల్గించే చర్యలకు దిగరాదని చెప్పారు.

పార్లమెంటు యిచ్చిన ఆమోదించిన భాషా చట్టం, దానికి సంబంధించిన తీర్మానాల మూలంగా హిందీభాషేతర ప్రజలపై కొంత భారం పడిందనడం నిస్సందేహమైనదని, అయితే ఈ సమస్యను ఉద్వేగానికి తోనుకాకుండా పరిమితో పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు.

హిందీప్రాంతాల ప్రజలు, హిందీభాషేతర ప్రాంతాల ప్రజలు యిచ్చిపుచ్చుకునే రీతిలో వ్యవహరించాలని, హిందీయేతర ప్రాంతాల ప్రజలు హిందీని నిషేధించడంవల్ల, హిందీ ప్రాంతాలవారు ఇంగ్లీషును నిషేధించడంవల్ల ఉపయోగం ఏమీ లేదని, కాగా దీనివల్ల దేశం దుర్బలమై, విచ్ఛిన్నకరశక్తులకు తావు ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు.

అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనడానికి కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.

టి. ఎస్. పి. సి. అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, మద్రాసులో డి. ఎం. కె. కార్యకలాపాలు జర్మనీలోని నాజీలు చేపట్టినవి గుర్తుకు తెస్తున్నాయన్నారు. నాజీపార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు మేధావులలో కొందరు దానిని బలపరిచినప్పటికీ, ఆ పార్టీ ప్రపంచయుద్ధానికి, తద్వారా జర్మనీ నాశనానికి దారితీసిందని ఆయన అన్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం మాట్లాడుతూ, హిందీయేతర ప్రజలపై హిందీని రుద్దడానికి కాంగ్రెస్‌పార్టీ ప్రయత్నించదని చెప్పారు. అంతకుముందు కాంగ్రెస్‌పార్టీ పూర్ణాంగ సభ్యులు [illegible] ట్రస్టీలో కొందరు పూలదండలతో [illegible] రాయి [illegible]. చివరిదైన [illegible] ఆమోదించారు.

సుప్రసిద్ధుల సందేశాలు

తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. [illegible] వారినాథ్ఝుకులకు హోమా యిచ్చారు.

శ్రీ రాజ శ్రీకాకుళం జిల్లాలో పర్యటించి ఈ 25వ తేదీన హైదరాబాద్‌కు తిరిగి వెళ్లే ముందు విమానాశ్రయంలో తమను కలుసుకున్న విద్యార్థి నాయకులకు హోమా ఇచ్చారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థుల సంయుక్త కార్యాచరణ సంఘం సభ్యులు రివిన్యూ మంత్రిని కలుసుకుని, భాషా సమస్యను కూలంకషంగా చర్చించారు.

కేంద్ర సర్వీసులకు సెలెక్షన్ విషయంలో ఇప్పుడు జరుగుతున్న లోపాలను పరిశీలించి, వాటిని సరిదిద్దడం అవుతుందని విద్యార్థుల ప్రతినిధి వర్గానికి మంత్రి హామీ ఇచ్చారు.

విద్యార్థి నాయకులు విశ్వవిద్యాలయం బస్సులో విమానాశ్రయం నుంచి తిరిగి వెడుతూ హిందీ వ్యతిరేక నినాదాలు చేశారు.

మిసెస్ ఎ. వి. ఎస్. కళాశాల విద్యార్థులు కూడా రివిన్యూ మంత్రిని కలుసుకున్నారు.

అంధ్రకు అన్యాయం జరుగనివ్వం

విద్యార్థులకు వి. బి. రాజు హామీ

("స్వకీయ విలేఖరి")

విశాఖపట్నం, జనవరి 27: ఆంధ్రప్రదేశ్ శాసన సభ వచ్చేనెల 12వ తేదీన సమావేశమై భాషాచట్టం విషయమై ఆదర్శప్రాయంగా వ్యవహరించగలదని, ఆచట్టం వల్ల ఆంధ్రకు అన్యాయం జరుగకుండా చూస్తుందని, రెవిన్యూ మంత్రి శ్రీ వి.బి. రాజు ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులకు, విజయవాడ, జనవరి 25—18 వ రిపబ్లిక్ దినోత్సవం జరుపుకుంటున్న ఈ సమయంలో మద్రాసు ప్రభుత్వ భాషా విధానం భారత రాజ్యాంగాన్ని సమ్మె చేయటం తప్పనిసరేంకాదని ఆంధ్రప్రదేశ్ జనసంఘ్ అధ్యక్షుడు నైజింగ్ కార్యదర్శి శ్రీనిపాలరావు టాకూర్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ముఖంపై కోపంతో ముక్కు కోసే చర్య

భాషా సమస్యపై మద్రాసు ప్రభుత్వం నిర్ణయాన్ని విమర్శించిన మధోక్ ప్రకటన

బొంబాయి, జనవరి 27 :

భాషా సమస్యపై మద్రాసు ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం, ముఖంమీద ద్వేషంతో ముక్కును కోసుకొనే ధోరణిలో వున్నదని, భారతీయ జనసంఘం మాజీ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ బలరాజ్ మధోక్ నిన్న ఇక్కడి విమర్శించారు.

శ్రీ మధోక్ ఒక పత్రికా ప్రకటన చేస్తూ, త్రిభాషా సూత్రాన్ని మద్రాసు ప్రభుత్వం రద్దుచేసినతీరు మద్రాసుకే ఎక్కువ హాని కల్గించగల దన్నారు.

అల్పమైన విషయాలకు అతీతంగా వుండవలసిందని, భాషాసమస్యపై మద్రాసును ఏకాకి చేయవలదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురైకి ఆయన విజ్ఞప్తి చేశారు.

"మనది ఒక దేశం, మనమంతా ఒకటే, భాషవిషయంతోగాని, మరేయితర విషయంతోగాని ఇబ్బందులు వచ్చినట్లయితే పరస్పర చర్చలద్వారా హేతుబద్ధమైన జాతీయమయిన పరిష్కారాన్ని కనుగొనాలి" అని ఆయనఅన్నారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన 20 సంవత్సరాల తర్వాత దేశంలోని వివిధప్రాంతాలలో విచ్ఛిన్న కరశక్తులు విజృంభించడం శోచనీయము, బాధాకరము అని ఆయన చెప్పారు.

భాషాసమస్యను మద్రాసులో రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకొంటున్నారని ఆయన అన్నారు. డి. ఎం. కె. భాషాసమస్యకు పరిష్కారాన్ని కోరడం లేదని, కేంద్రప్రభుత్వంపైన, యితర రాష్ట్రప్రభుత్వాలపైన దానిని ఆయుధంగా ప్రయోగించదలచిందనే అభిప్రాయం డి. ఎం. కె. వెలిబుచ్చుతున్న నైఖరి వల్ల కలుగుతోందని ఆయన పేర్కొన్నారు.

మద్రాసు నిర్ణయం శోచనీయం: ఎస్. ఎం. జోషీ ప్రకటన

అదేశాలను, అక్షణ హిందీలో వున్నందువల్ల రాష్ట్రంలో ఎస్. పి. సి. కార్యకలాపాలను నిలిపివేయాలంటూ మద్రాసు ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం శోచనీయమైనదని, దేశ ఐక్యతకు హానికరమైనదని [illegible] సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. జోషి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

భాషాసమస్యపై మద్రాసు [illegible] దించిన తీర్మానంవల్ల, ఆయన ఆశ్చర్యాన్ని, దిగ్భ్రమను వ్యక్తం చేశారు.

ప్రస్తుత పరిస్థితులలో త్రిభాషా సూత్రం పట్ల వారు వైముఖ్యం చూపుతున్నారంటేను, రెండవభాషగా ఇంగ్లీషుకు ప్రాముఖ్యం యిస్తున్నారంటేను వారి భావాలను ఎవరైనా అర్థం చేసుకోగలరు. కాని రెండవభాషగా ఇంగ్లీషు కాకపోయినట్లయితే మరే విదేశీభాషనయినా నేర్చుకోమని చెబడం, విచ్ఛిత్తికి బీజాలు నాటడమేనని ఆయన అన్నారు.

పబ్లిక్ పరీక్షల వాయిదా

మధురై, జనవరి 26 : హిందీ వ్యతిరేక ఆందోళన ఫలితంగా పాఠశాలలను మూసివేయడంవల్ల పనిరోజులు నష్టమైనదృష్ట్యా అన్ని పబ్లిక్ పరీక్షలను వాయిదా వేయవలసి వస్తుందని మద్రాసు విద్యామంత్రి శ్రీ వి. ఆర్. నెడుంచెజియన్ ఇక్కడ వెల్లడించారు.

విద్యాసంస్థలు అదనపు తరగతులను నిర్వహించడంద్వారా నష్టమైన కాలాన్ని భర్తీ చేయవలసి వుందని ఆయన అన్నారు.

న్యాయస్థానాలలో తమిళం వాడకం

కోయంబత్తూరు, జనవరి 26 : కార్యకలాపాలను ఇంగ్లీషులోనుంచి తమిళంలోకి మార్చుకొనేందుకు న్యాయశాఖ వీలయినంత వేగంతో పనిచేస్తోందని న్యాయశాఖామంత్రి శ్రీ మాధవన్ ఇక్కడ చెప్పారు.

న్యాయస్థానాలలో దాఖలు చేసిన అర్జీలు మొదలైనవి తమిళంలో ఇదివరకే వ్రాయబడినాయని ఆయన అన్నారు. తీర్పులను వ్రాయడానికి కూడా తమిళాన్ని ఎందుకు ప్రవేశపెట్టకూడదో కారణం కన్పించడం లేదన్నారు.

ఇందుకు మొదటిచర్యగా సాక్ష్యాన్ని తమిళంలో రికార్డు చేస్తారు. క్రిమినల్ కోర్టులలో తీర్పులను తమిళంలో వ్రాస్తారు అని ఆయన చెప్పారు.

పాఠశాలల భవనాల నిర్మాణానికి రు. 5 లక్షలు

తూర్పు గోదావరిజిల్లా [illegible] నూతన బడ్జెట్‌లో కేటాయింపు: అధ్యక్షుని వివరణ

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జనవరి 27—తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు ఈ 25 వ తేదీన పరిషత్తు తాలూకు 1967—68 సవరణ బడ్జెట్‌ను, 1968—69 బడ్జెట్ అంచనాలను సమర్పించారు.

1968—69 సంవత్సరం బడ్జెట్ రు. 42,75,484 మిగులుతో ప్రారంభమైంది. నూతన సంవత్సరంలో రు. రు. 1,97,51,282 ల ఆదాయం లభించగలదనీ, ఈ 2,05.53,882 లు ఖర్చు కాగలదనీ, [illegible] 472.864 మిగుల ఉంటుందని [illegible] చేశారు.

వచ్చేసంవత్సరం [illegible] సెకండరీ విద్య పద్దుల [illegible] జిల్లా పరిషత్తు రు. రు. 14,1[illegible] ఖర్చు చేస్తుందని అధ్యక్షుడు తమ ప్రసంగంలో తెలియ జేశారు. పాఠశాలల భవనాల నిర్మాణానికి రు. 5 లక్షలు నాలుగు ప్రధానిక క్రింద మాధ్యమిక పాఠశాలలను, ఉన్నత పాఠశాలలుగా అభివృద్ధి పరచని, కొత్త తరగతులు ప్రారంభించేందుకు 3.25 లక్షలు కేటాయించారు. వెనుకటి జిల్లాబోర్డు రోడ్ల నిర్వహణకు రు. 13.80 లక్షలు కేటాయించారు. సాంఘిక సంక్షేమ పద్దుల క్రింద సబ్సిడైజ్డు హాస్టల్స్‌కు రు. 9 లక్షలు, పరిశ్రమల కార్యక్రమం క్రింది కాకినాడలోని పాలీ ప్రేమల కర్మాగారానికి రు. 75000, లక్షు పరిశ్రమల క్రింద సామర్లకోటలోని ప్రింటింగ్ ప్రెస్‌కు రు. 30,000 లు కేటాయించారు.

అధ్యక్షుని బడ్జెట్ ప్రసంగం తెలుగులో ఉండాలని శాసన సభ్యుడు శ్రీ సి. ఎ. కె. రావు కోరారు. శ్రీయుతులు ప్రభాకరరావు, ఎం. వీరరాఘవరావు, సి. పి. చౌదరి, ఎ. అచ్యుతదొర చర్చలో పాల్గొన్నారు. అన్నవరం (బెండపూడి) సమితిలో ఉపాధ్యాయులకు నాలుగు మాసాలుగా జీతాలు ఇవ్వకపోవడంపై ఉద్రిక్త పూరితమైన నాగ్వాదం జరిగింది. అక్కౌంటంట్లు విషయంలో బాధ్యత వహించవలసినవారు బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారేనని, సమితి అధ్యక్షుడుగాని, జిల్లా పరిషత్‌గాని కాదనీ, సమితి వ్యవహారాలలో జిల్లా పరిషత్తు జోక్యం కల్పించుకునే వీలు లేదనీ పరిషత్తు అధ్యక్షుడు స్పష్టంచేశారు. ఈ విషయాన్ని చక్కబరచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీ కృష్ణప్ప హామీ ఇచ్చారు. బెండపూడి సమితిలో ఉపాధ్యాయులు ఎట్టి పొరపాటు చేయకపోయినా వారి జీతాలు నిల్చివేయబడటం దుష్ట్యా, ప్రత్యేక సందర్భంగా గుర్తించి దాని బడ్జెట్ ఆమోదించడం జరిగింది.

ఇదివరకే తన అదీనంలో ఉన్న సత్రాలపై తన అధికారాన్ని అట్టే బెట్టుకుని, వాటిని నిర్వహించాలని జిల్లా పరిషత్తు కోరుతున్నది. తదనుగుణంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. సత్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు, వాటి తాలూకు ఉన్నత సంప్రదాయాలను నిల్పేందుకు, దాతల ఆదర్శాలను నెరవేర్చేందుకు వాటిని ప్రభుత్వ అజ్మాయిషి క్రిందకు తీసుకు రావాలని, దేవాదాయ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు అభిప్రాయపడ్డారు.

ఆముదాల వలస

ఆముదాలవలస, జనవరి 25:— రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు ఆముదాలవలస పంచాయితీ సమితిలోని తిమ్మాపురం, అక్కులపేట, యానంపేట, వేపుర్యపేట, ఆముదాలవలస పంచాయితీలలో దుర్భిక్షానికి గురి అయిన ప్రాంతాలను సందర్శించారు.

ఈ పంచాయితీల ప్రజలు, సర్పంచులు శ్రీ రాజును కలుసుకుని రిజిస్ట్రేషన్ ప్రాస్తులను చేబట్టాలని, భూమి శిస్తు రెమిషన్ యివ్వాలని, ఎరువులను, విత్తనాలను ఉచితంగా సప్లయి చేయాలని, కరువు నివారణ పనులను ప్రారంభించాలని కోరారు.

ప్రస్తుత భాషా విధానంవల్ల హాని

స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగా విమర్శ

కాకినాడ, జనవరి 27—కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న భాషా విధానానికి వ్యతిరేకంగా దేశమంతటా "తిరుగుబాటు" జరుగుతున్నదని, రాజకీయ సర్వులు ఈ విషయం మొదటి కపోయినప్పటికీ, "హిందీని తొలగించాలనే ఆందోళన సర్వత్రా వినవస్తున్నదని స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగా నే డిక్కడ అన్నారు.

శ్రీ రంగా ఇక్కడొక బహిరంగసభలో మాట్లాడుతూ హిందీని వ్యతిరేకిస్తున్నవారు ముఖ్యంగా విద్యార్థులు, యువకులు అని, దీనికి కారణం, హిందీ గంగానదీ లోయ ప్రాంతపు ప్రజల మాతృభాష అనికాదని, కేంద్ర ప్రభుత్వోద్యోగాలతో చేరగోరేవారిపై నిర్బంధంగా దీనిని రుద్దడాన్ని మాత్రమే వారు వ్యతిరేకిస్తున్నారని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం తన ప్రస్తుత భాషా విధానాన్ని కనుక కొనసాగించినట్లయితే కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలలో హిందీయేతర ప్రాంతాలవారికంటే హిందీ మాతృభాష అయిన వారికి అధిక ప్రయోజనం సమకూరుతుందని ఆయన వివరించారు. పెద్దవారు కాక యువకులు, విద్యార్థులే ఇప్పుడు ఇబ్బందులకు గురిఅయ్యేదని, వారి శ్రేయస్సునే ఇప్పుడు ముఖ్య ఏర్పడిందని, కాబట్టి సంస్థ కేంద్ర ప్రభుత్వం, దాని ఏజన్సీల అజమాయిషీకి వస్తున్నందున కోటీకుంది దాన్ని ఉద్యోగాలు ప్రభుత్వం అదీనంలోకి రాగలరని, అందువల్ల యువకుల ఉద్యోగవకాశాలు దెబ్బతినగలవని ఆయన వివరించారు.

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రస్తుత భాషా విధానం విపక్షతో కూడుకున్నదని, భారత సమైక్యతకుహాని కలిగిస్తుందని ఆయన నిరూపించారు. ఈ విధానం కనుక కొనసాగినట్లయితే దేశం సమైక్యంగా వుండక, చిన్నాభిన్నమై పోగలదని ఆయన హెచ్చరించారు.

—:o:—

మాస్కోలో రామాయణ నాటక ప్రదర్శనం

మాస్కో, జనవరి 28: భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా జనవరి 26వ తేదీ నాడు మాస్కోలో పిల్లల థియేటర్‌లో రామాయణం ఆధారంగా తయారు చేసిన నాటకం వేశారు.

ఈ నాటకం 1960 నాటి నుంచి 8 సం: లుగా నిర్విరామంగా ప్రక్కిరిసిన ప్రేక్షకులకు ప్రదర్శించబడుతూవున్నది. శ్రీమతి గుసేవ వ్రాసిన యీ నాటకం చూసిన వాటిలో శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ కూడా వున్నారు.

ప్రావ్దా యీ నాటకం పై ప్రత్యేకంగా వ్యాసం వ్రాస్తూ మాస్కోపిల్లలు దీనిని జనానందంగా కృతజ్ఞతా పూర్వకంగా అందుకున్నారని పేర్కొన్నది. దీనిని ప్రశంసిస్తూ థియేటర్‌కు ఎన్నోవుత్తరాలు వచ్చాయి.

—:o:—

న్యూఢిల్లీ, జనవరి 26: నవ్యేమూర్తిలో ప్రకటించబడుతున్న 1968—69 సంవత్సరపు ఆర్థిక సంవత్సరానికి దిగుమతి విధానం నిగుసుకుంటుకు ప్రత్యామ్నాయ పద్ధతులను, [illegible] ప్రోత్సహించేదిగా వుంటుందని తెలుస్తున్నది.

పాములతో కాపురం

జార్జ్‌టౌన్, జనవరి 27: విషసర్పాల జీవంలో వుండి ప్రాణాలతో బయటపడే సాహస కార్యం దక్షిణాఫ్రికాలో యిటీవల విరోధ కార్యక్రమంగా వుంటున్నది.

నిర్బయంగా పాములను పట్టుకోగల దక్షిణాఫ్రికా పౌరుడు శ్రీ జాన్ వీమన్ యిక్కడ "పాముల పదర్శన శాలలో క్యూరేటర్. పాములతో వాటి బిళంలో కాపుర ముండటంలో ప్రపంచ రికార్డు స్థాపించాని ప్రకటించాడు.

200 పాములతో తాను 72 గంటలు వాటిబిళంలోగడిపానని ఆయన ప్రకటించారు. అయితే ఇంతవరకు రికార్డులను ట్రాన్స్‌వాల్ రాష్ట్ర వాస్తవ్యుడు డేవిడ్‌ఫీల్డ్ తను 100 దక్షిణాఫ్రికా సర్పాలు వున్నబిళంలో 216 గంటలు ఆనగా తొమ్మిది రోజులు వుంటానని పందెంకాశాడు. డేవిడ్‌ఫీల్డ్ తనకు పాములు అంటే భయంలేదు అన్నాడు. "నిద్రపోయేవున్నప్పుడు మాత్రం జాగ్రత్తపడాలి" ఎందుకంటే అని చెప్పడంకోసం మనిషి నక్కలో చేరుతాయి ఒత్తిగిల్లినప్పుడు వోకాటు వేస్తాయి" అని డేవిడ్‌ఫీల్డ్ అన్నాడు.

రీడిమన్ కథనం ప్రకారం లోగడ పాములతో కాపురంచేసినవారిలో 50 గంటలు మాత్రం. అతను పాముల పుట్టలో జీవనంసాగిస్తూన్నప్పుడు రెండుసార్లు అతన్ని పాము కాటు వేసింది.

శ్రీశైలం ప్రాజెక్టు ముంపుకు గురి అయ్యే దేవాలయాలు

తరలింపు విషయం నిర్ణయించేటందుకు ఉన్నతాధికారసంఘం ఏర్పాటుకు సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 28 :

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో ముంపుకు గురిఅయ్యే దేవాలయాలను, శిల్పాలను అక్కడినుంచి తరలించే విషయం పరిశీలించేటందుకు ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని పురావస్తు శాఖయొక్క సలహా సంఘంవారు నిన్న నిక్కడ సమావేశమై సూచించారు.

ఈ సంఘ అధ్యక్షుడు విద్యాశాఖ కార్యదర్శి అయిన శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి అధ్యక్షతన నిన్న సాయంకాలం సమావేశమైంది.

శిల్పాల సంరక్షణ, దేవాలయాలను ముంపు గురికాకుండా రక్షించడం ముప్పుగు అనేకాంశాలు చర్చించిన తర్వాత, ప్రభుత్వమే శిల్పాలకు ప్రాచీన దేవాలయాలకు రక్షణ కల్పించే బర్య చేపట్టాలని సూచించింది.

పెద్ద సంఖ్యలో శిల్పాలు, శిథిలాలు దొంగలింపబడటం, దుండగులచే నాశనం చేయబడటం జరగటమే కాకుండా ఇతరత్రా అనేక విధాల తరగిపోతున్న ఈ ప్రాచీన సంపదకు ప్రభుత్వం తగు రక్షణ కల్పించాలని ఈ సలహా సంఘం అన్నది.

ప్రభుత్వ రక్షణ క్రింద వున్న ప్రాచీన శిల్పాలను ప్రాంగణాలను చిత్రీకరించే ఫిల్మ్ నిర్మాతలపై "లైసెన్స్" పేరిట రుసుము విధించాలని ఈ రుసుము 500 రూపాయల దినసరిన వసూలు చేయాలని ఈ సంఘం నిర్ణయించింది.

ఈ సంఘంవారు మహబూబ్ నగర్ జిల్లా నెల్లూరు, పశ్చిమ గోదావరి జిల్లాలోను త్రవ్వకాల పరిశోధన ప్రారంభించాలని సంఘం నిర్ణయించింది.

విజయవాడలో పాలిటెక్నిక్

రుణం మంజూరు

మద్రాసు, జనవరి 27: విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో 200 మంది విద్యార్థుల వసతి సౌకర్యాలకోసం హాస్టలు నిర్మాణానికి బుణం మంజూరు చేయాలని అఖిల భారత సాంకేతిక విద్యామండలికి చెందిన దక్షిణ ప్రాంతీయకమిటీ సిఫారసు చేసింది. కొత్తగా తిరిగి ఏర్పాటయిన యీ కమిటీ ఇక్కడ సమావేశమై, మద్రాసులో, "సాండ్‌విచ్" పద్ధతి పాలిటెక్నిక్‌లు రెండింటిని, పారిశ్రామిక సహకారంతో ఏర్పాటు చేయాలని కూడా సిఫారసు చేసింది.

హరిజనాభివృద్ధికి సమితుల నిధులు

ప్రభుత్వ నిర్ణయాలపై మంత్రి శ్రీ రామస్వామి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, జనవరి 26: జిల్లా పరిషత్తులు, సమితుల ఆదాయంలో 15 శాతం హరిజన సంక్షేమానికి వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్రపంచాయితీరాజ్యశాఖ మంత్రి శ్రీ తోటరామస్వామి ప్రకటించారు. శ్రీ రామస్వామి ఇటీవల చీరాల సమీపంలో ఈపూరుపాలెంలో పంచాయతీ సమర్పించిన సన్మానసత్రానికి సమాధాన మిస్తూ ఈ విషయం వెల్లడించారు. భూమి శిస్తునుంచి గ్రాంటులు నిలిపివేయడంవల్ల పంచాయితీరాజ్యంలో ప్రతిష్ఠంభనమేర్పడిందని, పరిస్థితి మెరుగు పడగలదని మంత్రి చెప్పారు.

గుంటూరు జిల్లాలో ఈ ఏడాది 15 మంచినీటి సరఫరా (కొళాయిలద్వారా) పథకాలు పూర్తికాగలవని మంత్రి తెలియ జేశారు.

సర్వనిషేధ, అబ్కారీశాఖల మంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు మాట్లాడుతూ ఎన్నికలకోసం ధనం దుబారా చేయడానికి బదులు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టిని కేంద్రీకరించవలసిందిగా సర్పంచ్‌లకు విజ్ఞప్తి చేశారు.

ఈ సభకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నారపరెడ్డి, అధ్యక్షత వహించారు.



ఎక్కువకాలం సంతృప్తికరంగా పనిచేయుటకు 5/6 హా. ప. 650 ఆర్. పి. ఎం., చేంబర్ సిస్టంగల "జన్వంత్" యింజను కొనండి. కేంద్రరోలర్ బేరింగ్ లేక మెయిన్ బేరింగ్ బుష్ టైప్ & సైలో ఫ్యూయల్ ఇంజక్షన్‌లతో బిగింపబడినది.

తయారుచేయువారు :

Bhaskar Engineering Industries
Near Old Power House, RAJKOT-1.

నటరత్న కళాసేవకూ, చైతన్యానికి, ఉద్దీపనకూ
భారతప్రభుత్వం పద్మశ్రీ బిరుదు
ఇస్తున్న శుభసమయాన



నందమూరి తారకరామారావు గారికి
ప్రతిమా ఫిలింస్ సవినయంగా
సమర్పిస్తున్న ధన్యవాదాలు

భవదీయులు
ఎస్. డి. లాల్
ఎస్. ఎస్. లాల్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by [illegible] Rudrakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor [illegible] Prasad
Phone: Vijayawada 266 [illegible]